


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 10 జూలై 2021 సంపుటి : 02 సంచిక :348 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఆక్సిజన్ ప్లాంట్లు సత్వరమే అందుబాటులోకి రావాలి : మోదీ




న్యూఢిల్లీ : దేశంలో ఆక్సిజన్ లభ్యత, కోవిడ్-19 మూడో ప్రభంజనం వచ్చే అవకాశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అత్యున్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు.పీఎం-కేర్స్, వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల నిధులతో సుమారు 1,500 ప్రెషర్ స్వింగ్ అడ్సార్ప్షన్ (పీఎస్ఏ) ఆక్సిజన్ ప్లాంట్లు దేశవ్యాప్తంగా అందుబాటులోకి రాబోతున్నాయని మోదీకి అధికారులు తెలిపారు. ఇవన్నీ అందుబాటులోకి వస్తే దేశవ్యాప్తంగా 4 లక్షలకు పైగా ఆక్సిజినేటెడ్ బెడ్స్‌కు ఆక్సిజన్ సరఫరా అవుతుందని తెలిపారు. వీటన్నిటినీ సత్వరమే అందుబాటులోకి తేవాలని మోదీ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి సన్నిహితంగా కృషి చేయాలని తెలిపారు. ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణలో ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. శిక్షణ పొందిన సిబ్బంది ప్రతి జిల్లాలోనూ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఈ ఆక్సిజన్ ప్లాంట్ల పనితీరును తెలుసుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా దాదాపు 8 వేల మందికి శిక్షణ ఇచ్చేందుకు రూపొందించిన ప్రణాళికను అధికారులు మోదీకి వివరించారు. ఆక్సిజన్ ప్లాంట్ల పని తీరును పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై ప్రయోగాత్మక కార్యక్రమం జరుగుతున్నట్లు తెలిపారు.కోవిడ్-19 మహమ్మారి రెండో ప్రభంజనం సమయంలో ఆక్సిజన్ సరఫరాకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆసుపత్రుల్లో పడకలు, మెడికల్ ఆక్సిజన్, వెంటిలేటర్లు, ఇతర పరికరాల కొరత వేధించింది.

## వైఎస్సార్ తర్వాత కడప అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదు

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



వైఎస్సార్‌జిల్లా : దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్సార్ తర్వాత కడప అభివృద్ధిని ఎవరూ పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుగ్గవంక పెండింగ్ పనులకు రూ. 50 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. శుక్రవారం వైఎస్సార్ కడప జిల్లాలో సీఎం జగన్ పర్యటించారు. మహావీర్ సర్కిల్‌లో రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆరు, నాలుగు లైన్ల రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డా.వైఎస్సార్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి పనులు వేగంగా జరుగుతున్నాయని, డా.వైఎస్సార్ క్యాన్సర్ కేర్ సెంటర్‌కు టెండర్లు పూర్తయ్యాయని వెల్లడించారు.అనంతరం.. వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఫ్లడ్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైఎస్ రాజారెడ్డి, వైఎస్సార్ విగ్రహాలను ఆవిష్కరించారు.

## క్రికెట్ ఆడి అలరించిన సీఎం జగన్



వైఎస్సార్‌జిల్లా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం బద్వేలు, కడప నియోజకవర్గాల్లో పర్యటించారు. రెండు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలోనే వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఫ్లడ్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. దీనిలో భాగంగా సీఎం జగన్ క్రికెట్ బ్యాట్ పట్టారు. రెండు బంతులు ఆడి అభిమానుల్ని అలరించారు. అనంతరం బ్యాట్, బంతిపై సీఎం జగన్ సంతకం చేశారు. ఈరోజు(శుక్రవారం) బద్వేలులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సీఎం.. రూ.500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా బద్వేలులో కూరగాయలు, చేపల మార్కెట్లు, వాణిజ్య సముదాయాలు ఏర్పాటుతో పాటు రూ.80 కోట్లతో లోయర్ సగిలేరు కాల్వల విస్తరణ పనులు, రూ.56 కోట్లతో తెలుగు గంగ పెండింగ్ పనులతో పాటు, రూ.36 కోట్లతో బ్రహ్మసాగర్ ఎడమ కాల్వలో 3 ఎత్తిపోతలకు ఏర్పాట్లు, బ్రాహ్మణపల్లి వద్ద సగిలేరుపై రూ.9.5 కోట్లతో మరో వంతెన నిర్మిస్తామన్నారు. రూ.7.5 కోట్లతో గోదాముల నిర్మాణంతో పాటు బద్వేలులో నూతన ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలను బద్వేలు నియోజకవర్గంలో చేపట్టబోతున్నట్లు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ స్పష్టం చేశారు.

## వాననీటి సంరక్షణ ఉద్యమంలా సాగాలి: గవర్నర్



హైదరాబాద్: రాబోయే కాలంలో నీటి సంక్షోభాలను నివారించాలంటే వాన నీటిని ఒడిసి పట్టుకోవడం, సంరక్షించుకోవడం ఒక ఉద్యమంలా చేపట్టాలని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పిలుపునిచ్చారు. నేషనల్ వాటర్ మిషన్ చేపట్టిన ::క్యాచ్ ద రైన్:: అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు గవర్నర్ తెలంగాణ, పుదుచ్చేరిలలోని వివిధ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ లతో, రెడ్ క్రాస్ ప్రతినిధులతో రాజ్ భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒక వైపు వర్షాలు విస్తారంగా కురవడం, వాన నీరు వృధాగా పోవడం, మరోవైపు నీటి కొరత రావడం విచారకరమన్నారు.వర్షపు నీరును సంరక్షించుకోవడం వలన తాగునీటి కొరత, సాగునీటి కొరత అధిగమించవచ్చని గవర్నర్ తెలిపారు. ప్రపంచ జనాభాలో 18 శాతం మంది ప్రజలు భారతదేశంలో నివసిస్తున్నారు, అలాగే ప్రపంచంలోని దాదాపు 20 శాతం పశు సంపద మనదేశంలోనే ఉందన్నారు. కానీ భారతదేశంలో ప్రపంచంలోని మొత్తం నీటి వనరులలో కేవలం నాలుగు శాతం మాత్రమే దేశంలో ఉన్నాయని ఆమె తెలిపారు. కొన్ని వేల సంవత్సరాల కిందట ఏర్పడిన భూగర్భ జలాలను మనం ఇప్పుడు విచ్చలవిడిగా వినియోగిస్తున్నామని, దీనివల్ల భూగర్భ జలాలు మరింతగా తగ్గుతున్నాయి అన్నారు. వర్షపు నీరు సరైన సంరక్షణ పద్ధతుల ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవడం అత్యంత ఆవశ్యకమని డాక్టర్ తమిళిసై స్పష్టం చేశారు. దేశంలో 256 జిల్లాలు భూగర్భ జలాలను అధికంగా వినియోగించి, క్లిష్ట దశకు చేరుకున్నాయని వివరించారు. భారతదేశంలో తలసరి నీటి వినియోగం పెరుగుతున్నది. కానీ తలసరి నీటి లభ్యతలో భారతదేశం చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నదని గవర్నర్ వివరించారు.చెక్ డ్యాములు కట్టడం, ఇంకుడు గుంతలు నిర్మించడం, రూఫ్ టాప్ వాన నీటి సంరక్షణ పద్ధతులు అవలంబించడం, చెరువులు, కుంటలు ఆక్రమణకు గురికాకుండా చూడడం, పూడిక తీయడం, స్టోరేజ్ కెపాసిటీ పెంచడం, ఫీడర్ ఛానల్ కాలువలలో అడ్డంకులు తొలగించడం వాన నీటి సంరక్షణలో అత్యంత కీలకమని గవర్నర్ వివరించారు. తెలంగాణ, పుదుచ్చేరిలలోని అన్ని యూనివర్సిటీలను హరిత క్యాంపస్ ల మాదిరిగా, అలాగే వర్షపు నీటి సంరక్షణ కేంద్రాలుగా మార్చాలని గవర్నర్ వైస్ చాన్సలర్ లకు సూచించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వాన నీటి సంరక్షణ పద్ధతులను ప్రోత్సహించడానికి ఉద్యమ స్థాయిలో కృషి చేయాలని గవర్నర్ ఆదేశించారు. నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ జి. అశోక్ కుమార్ ఈ వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా జాతీయస్థాయిలో ::క్యాచ్ ద రైన్, వెన్ ఇట్ ఫాల్స్, వేర్ ఇట్ ఫాల్స్:: అనే కార్యక్రమం ద్వారా జాతీయస్థాయిలో వాన నీటి సంరక్షణ పద్ధతులను పెంపొందించడానికి కృషి చెస్తున్నామని తెలిపారు.

## కశ్మీర్‌లో గుంటూరు జవాన్ వీరమరణం..


### ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం జగన్



అమరావతి: ఉగ్రవాదులపై పోరులో భాగంగా కశ్మీర్‌లో ప్రాణ త్యాగంచేసిన గుంటూరు జిల్లా బాపట్ల మండలం దరివాడ కొత్తపాలెంకు చెందిన జవాను జశ్వంత్‌రెడ్డి చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దేశ రక్షణలో భాగంగా కశ్మీర్‌లో తన ప్రాణాలు పణంగాపెట్టి పోరాటం చేశారని, జశ్వంత్‌రెడ్డి త్యాగం నిరుపమానమైనది అన్నారు. మన జవాన్ చూపిన అసమాన ధైర్యసాహసాలకు ప్రజలంతా గర్విస్తున్నారన్నొంటూ నివాళులు అర్పించారు.ఈ కష్టకాలంలో జశ్వంత్‌రెడ్డి కుటుంబానికి తోడుగా నిలవాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. జశ్వంత్‌రెడ్డి సేవలు వెలకట్టలేనివని, ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కడప జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి సమాచారం తెలియగానే.. తక్షణమే స్పందించారు.

## ఏపీలో కొత్తగా 3,040 కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలోని కరోనా పరిస్థితులపై అధికారులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఏపీలో కొత్తగా 3,040 కరోనా కేసులు నమోదయ్యాయి. కరోనాతో 14 మంది మరణించారు. ఏపీలో 19,17,253కి కరోనా కేసులు చేరాయి. కరోనాతో 12,960 మరణాలు సంభవించాయి. ఏపీలో 30,300 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి. 18,73,993 మంది రికవరీ చెందారు. ఏపీలో గత 24 గంటల్లో 4,576 మంది రికవరీ చెందారు. ఏపీలో గత 24 గంటల్లో 1,00,103 కరోనా టెస్టులను నిర్వహించారు. కరోనాతో తూర్పు గోదావరి జిల్లాలో నలుగురు, చిత్తూరు జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. అనంతపురం, గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో ఒకరు చొప్పున మృతి చెందారు. ప్రకాశం, శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒకరు చొప్పున మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.




### ఆగస్టు 16 నుంచి పాఠశాలలు ప్రారంభం.. హైకోర్టుకు తెలిపిన సర్కార్

అమరావతి: ఏపీలో ఆగస్టు 16 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. పాఠశాలలు ప్రారంభిస్తున్నట్టు హైకోర్టుకి ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఇప్పటికే ప్రభుత్వ టీచర్లలో 60 శాతం మందికి వ్యాక్సిన్ వేశామని కోర్టుకి నివేదించింది. మిగతా వారికి కూడా వ్యాక్సిన్ వేస్తామని, చర్యలు చేపట్టామని ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ టీచర్లకు వ్యాక్సినేషన్ వేసిన తర్వాతే పాఠశాలలు తెరవాలని దాఖలైన పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 11కి వాయిదా వేసింది.



## ప్రాంతీయ భద్రతపై ఆఫ్ఘనిస్థాన్ పరిస్థితుల ప్రభావం : ఎస్ జైశంకర్

మాస్కో : ఆఫ్ఘనిస్థాన్ రాజకీయ, భద్రత పరిస్థితుల ప్రభావం ప్రాంతీయ భద్రతపై ఉంటుందని భారత దేశ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఇరు దేశాలకు సరిహద్దుల్లో పాకిస్థాన్ ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్‌రోవ్‌తో కలిసి సంయుక్త విలేకర్ల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితుల పట్ల భారత దేశం నిశితంగా దృష్టి సారించిందని జైశంకర్ చెప్పారు. దీనికి కారణాన్ని వివరిస్తూ, ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితుల ప్రభావం



ప్రాంతీయ భద్రతపై ప్రత్యక్షంగా ఉంటుందని తెలిపారు. హింస తగ్గడమే తక్షణావసరమని భారత దేశం నమ్ముతోందన్నారు. ఆఫ్ఘనిస్థాన్, దాని పరిసరాల్లో శాంతిని కోరుకోవాలంటే, ఆర్థిక, సాంఘిక రంగాల్లో అత్యధిక అభివృద్ధి జరిగే విధంగా భారత్, రష్యా కృషి చేయాలన్నారు. తాము స్వతంత్ర, సార్వభౌమాధికార, ప్రజాస్వామిక ఆఫ్ఘనిస్థాన్‌కు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్‌లో హింస పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆ దేశంలో పరిస్థితికి హింస పరిష్కారం కాదన్నారు. ఆ దేశాన్ని ఎవరు పరిపాలించినప్పటికీ, న్యాయబద్ధత అంశం ఉత్పన్నమవుతుందని, దీనిని పట్టించుకోకుండా ఉండకూడదని చెప్పారు. కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కొనడంలో భారత దేశానికి రష్యా అందిస్తున్న సహకారానికి జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. స్పుత్నిక్ వీ వ్యాక్సిన్ ఉత్పత్తి, వినియోగంలో భారత్, రష్యా భాగస్వాములయ్యాయన్నారు. ఇదిలావుండగా, ఆఫ్ఘనిస్థాన్‌లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. తాలిబన్ ఉగ్రవాద సంస్థతో చర్చలు సత్ఫలితాలు ఇవ్వడం లేదు.

## ఆ దేవుడు క్షమించడు: మంత్రి కొడాలి



కృష్ణా: శ్రీశైలంలతో ఉన్న కొద్దీ నీటిని రైతుల అవసరాలను పట్టించుకోకుండా విద్యుదుత్పాదనకు వాడితే తెలంగాణా ప్రభుత్వాన్ని ఆ దేవుడు క్షమించడని మంత్రి కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కొడాలి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా మేలు జరగాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి తాపత్రయమన్నారు. రైతుల కోసం, వారి సంక్షేమం కోసం రైతు భరోసా పేరుతో 13,500 రూపాయలు పెట్టుబడి సాయం అందించారన్నారు. ఈ యేడాది కాలువలపైనే కృష్ణాడెల్టాలో వ్యవసాయం ఆధారపడి ఉందన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీలపై ఆధారపడే ఏపీలో రైతాంగం పంటలు పండించుకుంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా ప్రభుత్వం అడ్డగోలుగా నీటిని మళ్లించి విద్యుదుత్పాదనకు వినియోగిస్తుందని ఆయన ఆరోపించారు.తాగు, సాగు అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా విద్యుత్‌కు మాత్రమే ఎలా తీసుకుంటుందని ఆయన ప్రశ్నించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల మీదుగా ఇప్పుడు వదులుతున్న నీటిని వృథాగా సముద్రంలోకి వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కొద్దీ నీటిని రైతుల అవసరాలను పట్టించుకోకుండా విద్యుదుత్పాదనకు వాడితే ఆ దేవుడు క్షమించడని ఆయన అన్నారు.

# సంపాదకీయం

శనివారం 10 జూలై 2021

## పూర్తి స్థాయి ప్రక్షాళన దిశగా కాంగ్రెస్

నానాటికీ జాతీయ రాజకీయ తెరపై తన ప్రాదాన్యాన్ని కోల్పోతున్న కాంగ్రెసు సాహసం చేసేందుకు సిద్ధమవుతోంది. తాజాగా పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఇదే విషయాన్ని చాటి చెబుతున్నాయి. గడచిన ఒకటి రెండు సంవత్సరాలుగా వరస వైఫల్యాలతో పార్టీ అస్తిత్వానికే ముప్పు వచ్చి పడింది. గతంలో కాంగ్రెసు చుట్టూ చేరి బీజేపీపై పోరాటం చేయాలని విపక్షాలు కోరుతుండేవి. అసలు ఇప్పుడు పట్టించుకోవడం మానేశాయి. ఒకటి రెండు రాష్ట్రాలకే పరిమితమైన ప్రాంతీయ పార్టీలు తాము జాతీయ ప్రత్యామ్నాయమనే భ్రమల్లో మునిగి తేలుతున్నాయి. పర్యవసానంగా కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంగా కేంద్ర స్థానం నుంచి క్రమేపీ పడిపోతోంది. ఈ ప్రమాదానికి అనేక కారణాలున్నాయి. కాంగ్రెసు పార్టీలో పేరుకుపోయిన ముఠాతత్వం, రాష్టాలలో ముసలి నాయకత్వం , పదవీ లాలసత వెరసి పార్టీని భ్రష్టు పట్టించాయి. అనేక దశాబ్దాల పాటు పదవులను అనుభవించిన నాయకులు సైతం ఇంకా పార్టీని పీల్చిపిప్పి చేయాలని చూస్తున్నారు. వీరందరికీ చెక్ పెట్టక తప్పదని అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. పర్యవసానంగా తిరుగుబాట్లు, తీవ్రమైన అసమ్మతి తలెత్తినా తట్టుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.2019 ఎన్నికలలో ఓటమి తర్వాత కాంగ్రెసు పార్టీ వ్యవహారాల్లో తన జోరు తగ్గించారు రాహుల్ గాంధీ. ప్రియాంక గాంధీ ఎప్పుడూ యాక్టివ్ గా లేరు. తన తల్లి పోటీ చేసే నియోజకవర్గంలో ప్రచార బాధ్యతలు మాత్రమే నిర్వహించేవారు. ఇదే తంతు కొనసాగితే పార్టీ మొత్తం నాశనమయిపోతుందని రాహుల్, ప్రియాంకలకు సన్నిహితులు చాలా కాలంగానే చెబుతూ వస్తున్నారు. అన్యమనస్కంగానే అధినేత్రి సోనియా గాంధీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీలో మరెవరూ ఈ స్తానాన్ని స్వీకరించేందుకు సిద్ధంగా లేరు. రాహుల్ కోసం మరోసారి అధ్యక్ష స్థానం రిజర్వ్ చేసి ఉంచారు. పార్టీలో వృద్ధతరం డిమాండ్లపై విసిగిపోయి ఆయన పదవికి దూరంగా ఉంటూ వస్తున్నారు. తనకు సన్నిహితంగా ఉండే జ్యోతిరాదిత్య సింధియా, జతిన ప్రసాద వంటి వారు కూడా దూరం కావడంతో పార్టీని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను రాహుల్ గుర్తించారు. ఇదే సమయంలో ప్రియాంక సైతం అన్నకు అండగా నిలిచేందుకు ముందుకు వస్తున్నారు. ఫలితంగా కాంగ్రెసులో రానున్న కాలంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో అన్నాచెల్లెళ్లు ఒకే మాట, ఒకే బాటగా నిలవాలని నిర్ణయించినట్లు పార్టీలోని అత్యున్నత వర్గాలు వెల్లడించాయి.పార్టీ ప్రక్షాళనకు సాహసోపేతమైన చర్యలకు దిగకపోతే పుట్టి మునగడం ఖాయమని అగ్రనాయకులు గ్రహించారు. అధ్యక్షురాలు సోనియా గాంధీకి సైతం ఈ విషయం అర్తమైంది. కానీ సీనియర్లను నిర్లక్ష్యం చేస్తున్నారనే సెంటిమెంటును ప్రజల్లోకి పంపడం ఆమెకు ఇష్టం లేదు. అందువల్ల తాను నేరుగా జోక్యం చేసుకోకుండా రాహుల్, ప్రియాంకలకు ఫ్రీ హ్యాండ్ నివ్వాలని సోనియా నిర్ణయించారు. పీసీసీ అధ్యక్షుల నియామకాలు, అసమ్మతి వాదులపై చర్యలు అన్నిటికీ అన్నాచెల్లెళ్లకు సోనియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షునిగా రేవంత్ నియామకం సాహసోపేతమైన చర్య. పెద్ద తిరుగుబాటు వచ్చి బీజేపీ లోకి సీనియర్లంతా వెళ్లిపోతారని అసమ్మతి నాయకులు అధిష్టానాన్ని హెచ్చరించారు. అయినా రాహుల్ ఖాతరు చేయలేదు. ప్రజల్లో ఆకర్షణ ఉన్న వానికి పట్టం గట్టాల్సిందేనని అసమ్మతి వాదులకు స్పష్టమైన సంకేతాలు పంపించారు. ఇంకోవైపు ఎప్పుడూ నిరసనలతో అసంతృప్తి స్వరాలు వినిపించే వాళ్లు వెళ్లిపోవచ్చనే సందేశాన్ని సైతం పరోక్షంగా ఇచ్చేశారు. మరోవైపు పంజాబ్ లో ఏకచ్ఛత్రాధిపత్యం కింద నియంతృత్వం చెలాయిస్తున్న ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ కు చెక్ పెట్టడానికి సిద్దమయ్యారు. అసమ్మతి నాయకుడు నవజోత్ సింగ్ సిద్దూకు గంటల తరబడి సమయం కేటాయించి రాహుల్, ప్రియాంకలు సమావేశమయ్యారు. రెండు వారాల క్రితం ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రికి కనీసం వారి దర్శనం కూడా దొరకలేదు. 80 వ పడిలో పడిన అమరీందర్ స్థానంలో ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని తయారు చేయడంలో బాగమే ఇది. ఇప్పటికే సమస్యలలో ఉన్న రాష్ట్రాలను గుర్తించి నాయకత్వ మార్పులు, క్రమశిక్షణ చర్యలకు పూనుకోనున్నట్లు సమాచారం.అఖిల భారత స్థాయిలో పార్టీని సంస్కరించేందుకు , ప్రతిపక్షాలకు కేంద్ర స్థానంగా మార్చేందుకు సైతం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా లోక్ సభ పక్ష నేత అధీర్ రంజన్ చౌధురిని మార్చేందుకు కసరత్తు సాగుతున్నట్లు తెలుస్తోంది. పశ్చిమబెంగాల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అదీర్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని తీవ్రంగా వ్యతిరేకించే శక్తి. మమత కాంగ్రెసులో ఉన్నప్పటి నుంచే వారి మధ్య సత్సంబంధాలు లేవు. ఇటీవల ఘోరపరాజయం తర్వాత మమత ను సైతం కాంగ్రెసు కూటమిలోకి లాగాలనేది రాహుల్, ప్రియాంకల ఆలోచన. అందుకు అదీర్ అడ్డుగా ఉంటారని , ఆయన లోక్ సభ పక్ష నేతగా ఉంటే మమత సన్నిహితం కారని పార్టీలు వర్గాలు పేర్కొంటున్నాయి. అందువల్ల మమతను ప్రసన్నం చేసుకునేందుకు అదీర్ పై వేటు వేసేందుకు ప్రయత్నించవచ్చని తెలుస్తోంది. మరోవైపు ఈపదవిని కేరళ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శశిథరూర్ కు అప్పగించడం ద్వారా దక్షిణాది ప్రాధాన్యం పెంచాలనుకుంటున్నారు. వచ్చే ఏడాది మొదట్లో జరగనున్న అయిదు రాష్ట్రాల ఎన్నికల నాటికి ప్రక్షాళన పూర్తి చేయాలనేది అగ్రనాయకుల సంకల్పంగా పార్టీలో ప్రచారం సాగుతోంది.

# ఏపీకి అన్నిటా అన్యాయమే

విజయవాడ, జూలై 9, (న్యూస్ పల్స్)మూడున్నర సంవత్సరాలుగా కేంద్రమంత్రివర్గంలో ఆంధ్రప్రదేశ్ కు అసలు ప్రాతినిధ్యమే లేదు. రాష్ట్రాన్ని గాలికొదిలేసింది ఎన్డీఏ సర్కారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించకపోయినప్పటికీ ఉప రాష్ట్రపతి కాకముందు వెంకయ్య నాయుడు పెద్ద దిక్కుగా ఉండేవారు. అలాగే తెలుగుదేశం భాగస్వామి కావడంతో అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి రాష్ట్రం సమస్యలపై ఎంతోకొంత కదలిక తెచ్చేవారు. నిర్మలాసీతారామన్ సైతం రాజ్యసభకు ఇక్కడ్నుంచే ఎన్నిక కావడంతో కొంత సానుభూతి కనబరిచే వారు. ఇదంతా గత చరిత్ర. 2017లోనే వెంకయ్య నాయుడు పెద్ద పదవికి వెళ్లిపోయారు. రాజకీయాలకు దూరమైపోయారు. తెలుగుదేశం అత్యుత్సాహంతో ఉన్న రెండు పదవులూ 2018లో పోగొట్టుకుంది. నిర్మల పదవీ కాలం పూర్తవ్వడంతో వేరే చోటనుంచి రాజ్యసభకు పంపించారు. మొత్తంగా ఏపీకి గుండుసున్న మిగిలింది. ఆ తర్వాత ఇక్కడి సమస్యలను కేంద్రంతో చర్చించేందుకు ఒక మధ్యవర్తిగా వ్యవహరించే మంత్రే కరవు అయ్యారు. తాజాగా విస్తరణలోనూ ఏదో ఒనగూడుతుందనుకోలేదు. కానీ కేంద్రం మాత్రం ఏపీలో తమకు రాజకీయ స్టేక్స్ లేవని తేల్చి చెప్పేసింది. అందుకే భారీ విస్తరణలోనూ పంగనామాలు పెట్టేసింది.మాజీ ఎంపీ కంభం పాటి హరిబాబు కు మిజోరం గవర్నర్ గా నియమించారు. ఏపీలో ఎవరూ ఏమీ అనుకోకుండా, ప్రత్యేకించి బీజేపీ వర్గాల కన్నీళ్లు తుడవటానికి ఈ పదవిని కట్టబెట్టారు. గవర్నర్ హోదా రాజ్యాంగ బద్ధ పదవే తప్ప రాష్ట్రానికి ఒనగూడేది ఏమీ ఉండదు. పరాయి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు పని చేసుకుంటూ పోతుండాలి. పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా, వ్యక్తిగత నజరానాగానే గవర్నర్ హోదాను చూడాలి. అదే కేంద్రమంత్రి పదవి అయితే రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలపై ఇతర మంత్రులతో చర్చించడానికి అవకాశం ఉంటుంది. ఒక మంత్రి హోదాలో సహచరుడు కోరుతున్నాడు కాబట్టి సానుకూలత ఉంటుంది. అవసరమైతే కేబినెట్ లోనూ చర్చించి రాష్ట్రానికి అన్యాయం జరగకుండా , కొంచెం మేలు జరిగేలా చూసుకోవచ్చు. రాష్ట్రానికి , కేంద్రానికి మధ్యవర్తిత్వ పాత్రగా ఉపయోగపడుతుంది. ఇటువంటి గొప్ప అవకాశం ఆంధ్రప్రదేశ్ కోల్పోయింది. ఇక రాష్ట్రానికి సంబంధించిన అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంపీలపైనే ఉంటుంది. ఈ విషయంలో మన వైసీపీ, టీడీపీ ఎంపీలు ఎంతగొప్పటి పనితీరు కనబరుస్తున్నారో చూస్తూనే ఉన్నాం. పార్టీకి సంబంధించిన అంశాలు మినహా రాష్ట్రం ప్రగతి, ప్రయోజనాల వంటి విషయాలు పూచిక పుల్లపాటి వారికి పట్టడం లేదు.బీజేపీ పేరు చెప్పి విమర్శించడానికే ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సాహసించడం లేదు. ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాల వైపు వేలెత్తి చూపడానికే వణికిపోతున్నారు. అందుకే రాష్ట్ర విభజన చట్టం హామీలు అమలు కావడం లేదు. రావాల్సిన పథకాలూ కొండెక్కుతున్నాయి. పొరుగు రాష్ట్రమైన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ వంటి అగ్రనాయకులందరూ బీజేపీపై సీరియస్ గానే విమర్శలు చేస్తున్నారు. అవసరమైనప్పుడు ప్రదానమంత్రిని కూడా దుయ్యబడుతున్నారు. ఏపీలో బీజేపీ పెద్ద శక్తి కాదు. అయినా రాష్ట్ర వైసీపీ, టీడీపీ అగ్ర నాయకులు కేంద్ర పెద్దల పట్ల వినయవిధేయతలు ప్రకటించుకోవడానికే మొగ్గు చూపుతున్నారు. కేంద్రానికి మద్దతు ఇస్తామంటూ టీడీపీ మహానాడులో తీర్మానాలు చేస్తోంది. కేంద్రం తో తగవు పెట్టుకోము. వినతులు, అభ్యర్థనలే ఉంటాయంటూ ముఖ్యమంత్రి జగన్ పదే పదే చెబుతున్నారు. వీరి బలహీనతే కేంద్రానికి అలుసుగా మారింది. టీడీపీ నుంచి బీజేపీలో చేరిన రాజ్యసభ సభ్యులకు సైతం పెద్దగా పదవులు దక్కలేదు. అవసరానికి వాడుకునే కరివేపాకు మాదిరిగానే తమ బలం పెంచుకోవడానికే వారిని స్వీకరించింది. సభ్యత్వం ముగిసిన తర్వాత పక్కన పెట్టేస్తోంది.కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు, దక్షిణాదికే అన్యాయం జరిగింది. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న కర్ణాటకను మాత్రం కరుణించారు. నాలుగు పదవులు కట్టబెట్టారు. తెలంగాణలో కిషన్ రెడ్డికి పదోన్నతి ,ప్రేమ కాదు. ఆ రాష్ట్రంలో పార్టీ ఎదుగుదల అవకాశాలకు ఉపయోగపడతాడనే ముందస్తు ఎత్తుగడ. తమిళనాడు మురుగన్ కు మొహమాటపు పదవి తప్పలేదు. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ తమ కు అన్యాయం జరిగితే గొంతెత్తి ప్రశ్నించే తత్వం ఆ రాష్టానికి ఉంది. అందువల్ల చెప్పుకోవడానికి , సర్దుబాటుకు ఒక మంత్రిపదవి దయ చేశారు. కేరళ లో ఆశలు ఎలాగూ అడుగంటిపోయాయి. తమ ప్రాబల్యం ఎక్కువున్న రాష్ట్రాలకే పెద్ద పీట వేసుకుంది కేంద్ర నాయకత్వం. ఉత్తరప్రదేశ్; మధ్యప్రదేశ్, గుజరాత్ వంటి వాటికి అగ్ర స్థానం దక్కింది. బిహార్, డిల్లీ, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ సైతం నైష్పత్తికంగా తమ ప్రాదాన్యాన్ని కాపాడుకోగలిగాయి. ఎటొచ్చీ అటూ ఇటూ కాకుండా పోయినవి దక్షిణాది ప్రాంతాలే.

# గనుల్లో పడిపోయిన ఆదాయం

విజయనగరం, జూలై 9, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లాలో ఖనిజ సంపదకు లోటు లేదు. అపారమైన ఖనిజ సంపద మన జిల్లా సొంతం. కానీ ప్రభుత్వానికి ఆదాయం మాత్రం అంతంతే. జిల్లా వ్యాప్తంగా గరివిడి, దత్తిరాజేరు, బొబ్బిలి, రామభద్రపురం, కొత్తవలస, చీపురుపల్లి, మెరకముడిదాంతో పాటు పలు ప్రాంతాల్లో ఖనిజ సంపద ఉన్నా ప్రభుత్వానికి మాత్రం ఆశించిన స్థాయిలో ఆదాయం రావట్లేదు. మార్కెట్లో ఎంతో విలువున్న ఈ ఖనిజ సంపద తరలించేందుకు గత ప్రభుత్వాలు అమలు చేసిన గంపగుత్త విధానం ఒక కారణమైతే... అనధికార తవ్వకాలు.. అక్రమంగా తరలింపు రెండో కారణం. గనుల శాఖ లెక్కలను బట్టి జిల్లాలో గతేడాది కన్నా ఈ ఏడాది మరీ ఘోరంగా ఉత్పత్తులు తగ్గిపోయాయి. దీని వల్ల రవాణా కూడా తగ్గింది. ఇప్పుడు కరోనా కారణంగా అదికాస్తా మరింత దిగజారింది. జిల్లాలో ఏడాదిన్నరగా ఖనిజ సంపద ఉన్నా తవ్వకాలు, రవాణాకు ఇబ్బందులు తలెత్తాయి. లేబర్ కొరతతో పాటు అనుమతులున్న కంపెనీలను మించిన అనధికార కంపెనీల నిర్వహణ ఒక కారణంగా ఉంది. జిల్లాలో ఉన్న క్వారీల్లో ఒకరి పేరున క్వారీ అనుమతులుంటే మరొకరు నిర్వహించడం సాధారణమయిపోయింది. దీనిని గతంలో అధికారులు గుర్తించినా... వారికి నామమాత్రపు జరిమానాలు వేసి ఆ తరువాత వారికే పేర్లు మార్చుకునే అవకాశాలు ఇచ్చారని తాజాగా బొబ్బిలి ప్రాంతంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ఆరు రకాల క్వారీలుండగా అందులో కలర్ గ్రానైట్, క్వార్ట్జ్ల తవ్వకాలు తగ్గిపోయాయి. మరో పక్క మాంగనీస్, తదితర క్వారీల తవ్వకాల్లోనూ వృద్ధి కానరావడం లేదు. 2018?19 సంవత్సరంతో పోల్చితే 19?20 సంవత్సరంలో భారీగా తవ్వకాలు పడిపోయాయి. ఈ ఏడాది నుంచి చూసుకుంటే గత ఆరు నెలలుగా తవ్వకాలు, ఉత్పత్తి నెమ్మదిగానే కనిపిస్తోంది. గత ప్రభుత్వం ఎటువంటి అంచనాలు, రిపోర్టులు లేకుండా గంపగుత్తగా లైసెన్సులు జారీ చేసిందనీ, అందుకు కాంట్రాక్టర్లు(లైసెన్సుదారులు) తమకు ఇష్టం వచ్చిన రీతిలో తవ్వకాలు జరుపుకుని లబ్దిపొందారన్న ఆరోపణలు గతంలోనే వినిపించాయి. దీనికి తోడు ఒక క్వారీ దగ్గర తవ్వి మరో క్వారీ పేరున(లీజు కాలం అయిపోయినందున)

రవాణా చేసుకుంటున్న దాఖలాలు కూడా ఉన్నాయి. అలా మైనింగ్ అధికారులు పలుమార్లు దాడులు నిర్వహించి జరిమానాలు తూతూమంత్రంగా వేసినట్టు ఇప్పటికీ పలువురు చెబుతుంటారు. ప్రభుత్వం కొత్తగా క్వారీలను వేలం విధానంలో ఇచ్చేందుకు సన్నద్ధం అవుతోంది. జీఎస్ఐ(జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కొన్ని చోట్ల సర్వే చేసి ఏ ప్రాంతంలో ఏ రకమైన ఖనిజం ఉన్నదో దానిని విలువ కట్టి, తవ్వకాలు, నిర్వహణలను బేరీజు వేసుకుని ధర నిర్ణయిస్తారు. దీనికి సంబంధించిన శాఖా పరమైన సిబ్బంది తక్కువ ఉండటంతో అన్ని చోట్లా ఈ విధానం అమలుకు వీలు పడదు. కాబటివ్ట కొన్ని చోట్ల థర్డ్ పార్టీ ద్వారా సర్వే చేయించి వేలం పద్ధతిలో కేటాయించే ఆలోచన చేస్తోంది.

# ఇంకా కోలుకోని హోటళ్లు

గుంటూరు, జూలై 9, (న్యూస్ పల్స్)కరోనా కాటుకు హోటల్ వ్యాపారం కుదేలైంది. లాక్డౌన్ నుంచి మినహాయింపుల అనంతరం కూడా భోజన ప్రియులు లేక హోటళ్లు, రెస్టారెంట్లు వెలవెలబోతున్నాయి. జిల్లాలోని గుంటూరు నగరం, నరసరావుపేట, తెనాలి, పిడుగురాళ్ల, మంగళగిరి సహా పలు ప్రాంతాల్లో కంటైన్మెంట్ జోన్ల వెలుపల ఉన్న రెస్టారెంట్లు, హోటళ్లలో బిజినెస్ డల్ గానే ఉంటోంది. ప్రభుత్వం రెస్టారెంట్లు, హోటళ్ల నిర్వహణకు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చిన విషయం తెలిసిందే. కరోనా వ్యాప్తి చెందకుండా హోటళ్లు, రెస్టారెంట్లలో భౌతిక దూరం పాటిస్తూ సీటింగ్, శానిటైజేషన్, సిబ్బందికి మాస్కులు, గ్లౌజ్లు వంటి అన్ని నిబంధనలను నిర్వాహకులు పాటిస్తున్నారు. లాక్ డౌన్కు ముందులా ప్రస్తుతం బిజినెస్ లేదని నిర్వాహకులు చెబుతున్నారు. గుంటూరు నగరంలో ట్రేడ్, లేబర్, ఫుడ్ లైసెన్స్ పొందిన హోటళ్లు, రెస్టారెంట్లు 200లకు పైగా ఉన్నాయి. అనే జిల్లా వ్యాప్తంగా 500 వరకూ ఉన్నాయి. ఇవి కాకుండా అనధికారికంగా నడిచే హోటళ్లు అనేకం. ఈ రంగంపై ఆధారపడి వేల కుటుంబాలు జీవనం సాగిస్తుంటాయి. జిల్లా వ్యాప్తంగా 60 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. సాధారణ రోజుల్లో జరిగే బిజినెస్లో ప్రస్తుతం పది శాతం కూడా జరగడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. దీంతో సిబ్బంది జీతాలు, అద్దెలు, కరెంట్ బిల్లులు కూడా చెల్లించే పరిస్థితులు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహారానికి పెద్దగా డిమాండ్ లేకపోతుండటంతో నిర్వాహకులు అదనపు భారాన్ని తగ్గించుకుంటున్నారు. ఉన్న సిబ్బందిలో కొందరు చొప్పున రోజు రోజు మార్చి విడతల వారీగా పనిలో పెట్టుకుంటున్నారు. దీంతో ఈ రంగంపై ఆధారపడిన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుందనే భయంతో చాలా వరకూ ప్రజలు బయటి ఆహారానికి పెద్దగా ప్రాముఖ్యం ఇవ్వడం లేదని తెలుస్తోంది. తప్పనిసరి అయితే తప్ప రెస్టారెంట్లు, హోటళ్లను ఆశ్రయించడం లేదు. ఒకటి రెండు సార్లు ఆలోచించి, ఆయా హోటళ్లు, రెస్టారెంట్లలో ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తున్నారు వంటివి గమనించే ఆహారం తినడం, పార్సిల్ తీసుకోవడం చేస్తున్నారు.

# ఏపీ బీజేపీలో మార్పులు

రాజమండ్రి, జూలై 9, (న్యూస్ పల్స్)మార్పు‘ మంచిదే!.. ఏపీ బీజేపీలో కొన్ని రోజులుగా వినిపిస్తున్న మాట ఇది..! పరిస్థితులకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందని బీజేపీ నేతలు భావిస్తున్నారు. దీనికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. భిన్నమైన ఆలోచనలు ఉన్న ప్రజల మధ్య నెట్టుకు వచ్చేందుకు.. మరో ఊతం అవసరమని నేతలు నిర్ణయించుకున్నారు. ఇప్పటికి రెండు కీలక ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరు చేసింది. ఈ రెండు ఎన్నికల్లోనూ ఆశించిన విధంగా ఫలితాన్ని దక్కించుకోలేక పోయింది. 2019 ఎన్నికల్లో బీజేపీ ఏ పార్టీతోనూ కలవకుండా పోటీ చేసింది. అయితే.. ఫలితం మాత్రం ఎలాంటిది దక్కించుకుందో అందరికీ తెలిసిందే.ఇక, తిరుపతి ఉప ఎన్నికలోనూ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచి తీరుతామని అనుకున్నా.. ఈ ఎన్నికల్లో జనసేన మద్దతు ఇచ్చినా.. గెలుపు గుర్రం ఎక్కలేక పోగా డిపాజిట్లు కూడా తెచ్చుకోలేదు. పైగా మాజీ ఐఏఎస్ అధికారి రత్నప్రభను ఏరికోరి ఇక్కడ పోటీలో పెట్టినా ఆమె ఛరిష్మా కూడా ఏ మాత్రం పని చేయలేదు. జనసేనతో పొత్తు పెట్టుకుని.. కాపుల బలంగా ఉన్న ప్రాంతంలో పోటీ చేసిన బీజేపీకి.. ఇక్కడ వచ్చిన ఓట్లు చూసుకున్నాక ఏపీలో తమ బలం ఏంటన్న దానిపై ఓ క్లారిటీ అయితే వచ్చేసిందట.దీంతో ఇప్పుడు నేతలు ఎక్కువ మంది మార్పు మంత్రం పఠిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ పుంజుకునే పరిస్థితి కనిపించడంలేదు. ఈ క్రమంలో బలమైన పార్టీతో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయంపై కొన్ని రోజులుగా ఢిల్లీలో కీలక నేతలు మంత్రాంగం జరిపారు. మార్పు దిశగా అడుగులు వేసేందుకు కేంద్రంలోని పార్టీ పెద్దలు సైతం ఓకే చెప్పారు. ఇక టీడీపీతో కలవాలని నిత్యం అక్కడ జాతీయ నేతల చెవుల్లో ఊదరగొట్టే బ్యాచ్ ఎప్పుడూ ఏపీ బీజేపీలో ఒకటి రెడీగానే ఉంటుంది. దీంతో మళ్లీ టీడీపీతో పొత్తుకు బీజేపీ రెడీ అవుతున్న సంకేతాలు వస్తున్నాయి. కొన్నాళ్లుగా టీడీపీని విమర్శిస్తున్న నేతల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.అదే సమయంలో టీడీపీ నేతలకు మద్దతుగా కూడా నిలుస్తున్నారు. వారిపై ప్రభుత్వం చేసే విమర్శలకు బీజేపీ నేతలు కూడా కౌంటర్లు ఇవ్వడంలో కలిసి వస్తున్నారు. ఇక, ప్రభుత్వంపైనా ఎదురు దాడిని తీవ్రం చేశారు. ఈ పరిణామాలను గమనిస్తే.. అటు జనసేన , ఇటు బీజేపీ కూడా మళ్లీ టీడీపీ వైపు అడుగులు వేస్తున్నాయనే అంటున్నారు పరిశీలకులు. కొన్ని మార్పులు తథ్యమని పార్టీలో కొందరు సీనియర్లు ఇప్పటికే మీడియాకు లీకులు ఇచ్చారు. ఇక, ప్రధాన మీడియా కూడా ఈ రెండు పార్టీలను ఏకం చేసే దిశగా కథనాలు రాస్తుండడం దీనికి మరింత ప్రాధాన్యం సంతరించుకోవడం విశేషం.

# కార్గో వైపు... చూస్తున్న ఆర్టీసీ

ఏలూరు, జూలై 9, (న్యూస్ పల్స్)లాక్డౌన్ తెచ్చిన నష్టాన్ని పూడ్చుకోవడానికి ఆర్టీసీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకోసం కార్గో సర్వీసుల పెంపుపై దృష్టి సారిస్తోంది. గతంలో అంటే.. లాక్డౌన్ ముందు వరకు కొరియర్, పార్శిల్ సేవల ద్వారా ఆర్టీసీ అదనపు ఆదాయాన్ని ఆర్జించేది. లాక్డౌన్ వల్ల రెండు నెలల పాటు ఆర్టీసీ సరీ?వసులను నిలిపివేసింది. ఫలితంగా ఈ జోన్ రోజుకు దాదాపు రూ.4 కోట్ల ఆదాయాన్ని కోల్పోయింది. మే 21 నుంచి బస్సులను పాక్షికంగా తిప్పేందుకు ప్రభుత్వం అనుమతించింది. దీంతో కొన్ని బస్సులను నడుపుతున్నా గిట్టుబాటు కావడం లేదు. ఈ నేపథ్యంలో కార్గో సరీ?వసులను మరింతగా విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. ఆర్టీసీ విజయవాడ జోన్ పరిధిలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలున్నాయి.ఈ జోన్లో 40 డీజీటీ బస్సులున్నాయి. ఇవికాకుండా 39 బస్సులను కార్గో సరీ?వసులుగా మార్పు చేశారు. వీటిలో కొన్నింటిని ఓపెన్ లారీలుగా మార్చారు. కార్గో రవాణాకు డిమాండ్ ఉండడంతో అధికారులు మరిన్ని సరీ?వసులను పెంచనున్నారు. ఇందుకోసం ఇకపై ప్రతి డిపో నుంచి ఒక కార్గో బస్సు నడపాలని, కొత్తగా లారీలను కొనుగోలు చేయాలని కూడా యోచిస్తున్నారు. ప్రస్తుతం రోజుకు ఈ జోన్లో కార్గో రవాణా ద్వారా రూ.3.50 లక్షల ఆదాయం సమకూరుతోంది. దీనిని రూ.7 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కృష్ణా రీజియన్లో రోజుకు కార్గో రవాణా ద్వారా రూ.లక్షా 50 వేలు సమకూరుతోందని ఆర్ఎం నాగేంద్రప్రసాద్ ‘సాక్షి’తో చెప్పారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రూ.62 లక్షలు ఆర్జించామన్నారు. ఈ రీజియన్లోని 15 డిపోల్లో కార్గో బుకింగ్ పాయింట్లను ఏర్పాటు చేశామని, మరో ఎనిమిది చోట్ల ఏజెంట్ల బుకింగ్ సెంటర్లు, ఆరు చోట్ల బిజినెస్ ఫెసిలిటేటర్లను నియమించినట్టు తెలిపారు.



ఆర్టీసీ కార్గోకు వస్తున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మార్క్ఫెడ్, విద్యాశాఖలతో సరకు రవాణా ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన తొలివిడత పాఠ్య, నోట్ పుస్తకాలను ఆర్టీసీ కార్గో ద్వారానే రవాణా చేశారని ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మేనేజర్ (కమర్షియల్) కుప్పిలి శ్రీనివాసరావు చెప్పారు. రైతులు, వ్యాపారులు మామిడి, జీడిమామిడి ఎగుమతులకు కార్గో బస్సులను వినియోగించారని, ఇంకా బల్క్ ఆర్డర్లను తీసుకుంటున్నామని తెలిపారు. తాజాగా ఎరువులు, సిమెంట్, పౌరసరఫరాల శాఖ సరకుల రవాణా ఆర్డరు పొందడానికి సంబంధిత సంస్థలు, కంపెనీలు, అధికారులను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు యోచిస్తున్నారు.

# జగన్ సమీక్షలతో అమాత్యులకు క్లాసులు

విజయవాడ, జూలై 9, (న్యూస్ పల్స్) జగన్ కేబినెట్ మంత్రులకు సంబంధించి చిత్రమైన వాదన కొన్నాళ్లుగా హల్చల్ చేస్తోంది. అదే సమయంలో మంత్రులను చూస్తే.. కూడా ఇది నిజమే కదా..! అని అనిపిస్తోంది. కొందరు మంత్రులు విపరీతంగా కష్టపడుతున్నారు. మరికొందరు కొంత వరకు కష్టపడుతున్నారు. ఇంకొందరు చాలా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. ఇలా మూడు కేటగిరీలుగా మంత్రులు కనిపిస్తుండడం గమనార్హం. దీంతో వారిపై చర్చ జోరుగా సాగుతోంది. నిజానికి అన్ని శాఖల్లోనూ పనులు ఉంటాయి. చివరికి ఎలాంటి పనీ ఉండదని.. భావించే పశుసంవర్ధక శాఖలోనూ పని ఇబ్బడి ముబ్బడిగా ఉంటోంది.సీఎం జగన్ తీసుకున్న నిర్ణయాలతో అన్ని శాఖల్లోనూ మంత్రులకు పనులు ఉంటున్నాయి. అయితే.. కొందరు మాత్రమే పనిచేస్తున్నారని.. ఇంకొందరు కాలక్షేపం చేస్తున్నారని.. పార్టీలోనే చర్చ సాగుతోంది. అదే సమయంలో మీడియా ముందుకు కొందరు మాత్రమే వస్తున్నారు. సరే! ఇది అచ్చంగా సీఎం నిర్ణయమే కనుక .. దీనిని ఎవరూ తప్పుపట్టడం లేదు. కానీ, పనిచేసే విషయంలోనే కొందరు ఉదాసీనంగా ఉంటూ.. మరికొందరు దూకుడుగా ఉండడం చర్చనీయాంశం అయింది. గతంలో చంద్రబాబు హయాంలో ప్రతిశాఖపైనా ఆయన నిరంతరం పర్యవేక్షించేవారు. దీంతో అందరు మంత్రులూ యాక్టివ్గా ఉండేవారు.కానీ, జగన్ హయాంలో వచ్చే సరికి.. కొందరు మాత్రమే యాక్టివ్గా ఉంటున్నారు. దీనికి ప్రధానంగా రెండు రీజన్లు కనిపిస్తున్నాయని అంటున్నారు పరిశీలకులు. ఒకటి.. కీలక సలహాదారు.. జోక్యం. రెండు రెండున్నరేళ్లపాటు.. తమ పదవులకు ఎలాంటి ఇబ్బందీ లేదని.. సదరు మంత్రులు భావించడమే. చాలా శాఖల్లో మంత్రులను పక్కన పెట్టి.. కీలక సలహాదారు ఒకరు జోక్యం చేసుకుంటున్నారు. దీంతో ఆయా శాఖలు చూస్తున్న మంత్రులు, ఆయనతో విభేదించలేక పోతున్నారు. ఫలితంగా మౌనమే మంచిదని భావిస్తున్నారు. అసలు తమ శాఖాధిపతులు కూడా తమ ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని వాపోతున్న మంత్రులు కూడా ఉన్నారు. వారు కూడా మంత్రులను పక్కన పెట్టేసి సలహాదారులు చెప్పినట్టే చేస్తున్నారట.ఇంకొందరు.. తమకు రెండున్నరేళ్ల వరకు పదవుల విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదు కనుక.. ఎలా చేసినా. ఫర్వాలేదు.. సీఎం జగన్ అడిగినప్పుడు చూద్దాంలే.. అని సర్దుకు పోతున్నారు. దీంతో కొందరు మాత్రమే.. అంటే.. సీఎం జగన్ నిరంతరం పర్యవేక్షించే శాఖలకు చెందిన మంత్రులు మాత్రమే యాక్టివ్గా ఉండగా.. ఇతరులు మాత్రం మౌనంగా ఉంటున్నారు. ఫలితంగా వాటిలో పనితీరు సరిగాలేదని నివేదికలు అందాయి. వీటిపై జగన్ రేపో మాపో.. సమీక్ష చేసి.. మంత్రులకు క్లాస్ ఇచ్చే అవకాశం ఉందని.. వైసీపీ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం.

# చర్చానీయాంశంగా ఉండవల్లి కామెంట్స్



రాజమండ్రి, జూలై 9, (న్యూస్ పల్స్) నెలల తరువాత మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్ బయటకు వచ్చారు. కరోనా ప్రభావంతో తన రాజకీయ విశ్లేషణలకు కొంత బ్రేక్ ఇచ్చిన ఉండవల్లి కేసులు తగ్గుముఖం పట్టడంతో యాక్టివ్ అయ్యారు. అయితే వచ్చి రావడంతోనే ఆయన తనకు అత్యంత ఇష్టమైన వైఎస్ రాజశేఖర రెడ్డి తనయుడు ఎపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీరుపై విరుచుకుపడ్డారు.జగన్ సర్కార్ పోలవరంలో చేస్తున్నదేమిటంటూ మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైతే నిర్వాసితులు ఉన్నారో వారికి ముందుగా వైఎస్ న్యాయం చేసేందుకు ప్రాజెక్ట్ వ్యయంలోనే ఆ ఖర్చును చేసి పోలవరానికి శ్రీకారం చుట్టారని చెప్పుకొచ్చారు. వైఎస్ పునరావాస ప్యాకేజీ తెలుసుకున్న నర్మదా బచావో ఆందోళనకు నేతృత్వం వహించిన మేధాపాట్కర్ ఆశ్చర్యపోయారని ఆమెకు నాటి ఇరిగేషన్ మంత్రి పొన్నాల ఈ వివరాలు తెలిపారని వెల్లడించారు. విమర్శకుల చేత కూడా ప్రశంసలు అందుకున్న నేత వైఎస్ అని ఆయన తనయుడు ఆ బాటలో నడిచి ఎవరికి తమ బాధ చెప్పుకోవాలో తెలియని గిరిజనులకు న్యాయం చేసేందుకు కంకణం కట్టుకోవాలని సూచించారు ఉండవల్లి. పోలవరంలో గిరిజనులకు అన్యాయం చేసి నీటి నిల్వ చేస్తే జగన్ చరిత్ర హీనుడు అవుతాడని హెచ్చరించారు మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్.వైఎస్ జగన్, కేసీఆర్ మంచి మిత్రులుగా ఉంటూ వచ్చి ఇప్పుడు ఈ జలవివాదాలు దేనికొచ్చాయని ఉండవల్లి అరుణ కుమార్ ప్రశ్నలు సంధించారు. మూడు గంటలపాటు ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చలు జరిపినప్పుడు ఏ అంశాలు మాట్లాడుకొన్నారని ఇప్పుడెందుకు ఒకరిపై ఒకరు ఫిర్యాదులకు యుద్ధానికి దిగుతున్నారో ప్రజలకు తెలియాలన్నారు. తెలంగాణ సెంటిమెంట్ కోసం ఆంధ్రా వారికి వ్యతిరేక నిర్ణయాలనే తీసుకుంటారని కెసిఆర్ తీరును ఉండవల్లి అరుణ కుమార్ తప్పుపట్టారు. సీమాంధ్రులకు ఎలాంటి హానీ జరగదని జగన్ ధైర్యంగా రంగంలోకి దిగి సమస్య సర్దుబాటు చేసుకోవాలన్నారు. వైఎస్ ను ఇప్పుడు దుర్మార్గుడు అంటున్న వారికి 2009 లో ఓట్లు ఎందుకు తెలంగాణ లో వేయలేదని నాడు ఆయన చేతిలో ఓడిన విషయం మరిచిపోవొద్దని దెప్పి పొడిచారు కెసిఆర్ ను ఉండవల్లి అరుణ కుమార్ . వైఎస్ మొదలు పెట్టిన దుమ్ముగూడెం టైల్ పాండ్ పూర్తి చేస్తే రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండేవని కానీ కెసిఆర్ ఆ ప్రాజెక్ట్ ను ఎందుకు పక్కన పెట్టారో ప్రజలకు చెప్పాలన్నారు.తెలంగాణ లో వైఎస్ షర్మిల పార్టీ పై సంచలన వ్యాఖ్యలే చేశారు ఉండవల్లి అరుణ కుమార్ . తమకు ఆ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వాయిస్ ఆఫ్ జగన్ గా వ్యవహరిస్తున్న సజ్జల రామకృష్ణ రెడ్డి గతంలోనే ప్రకటించారని గుర్తుచేశారు ఉండవల్లి. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భిక్షం కోసం వచ్చిన వటువులా ఉన్న విష్ణుమూర్తి లా వైఎస్ ఉంటె ఆయన చనిపోయేనాటికి బలిచక్రవర్తిపై పాదం మోపిన వామనావతారం లా అనంత ఖ్యాతిని ఆర్జించారని కనుక ఖచ్చితంగా ఆయన ఇమేజ్ తెలంగాణ గడ్డపై తప్పకుండా ఉంటుందన్నారు ఉండవల్లి. వైఎస్ కుమార్తెగా షర్మిల కు ఆదరణ గ్యారంటీ అన్నారు ఆయన. ఆమె పార్టీ ని కెసిఆర్, జగన్ పెట్టించారని, కాదు షర్మిలా ? జగన్ డ్రామాలని వార్తలు వస్తున్నాయని కానీ రాజకీయాల్లో డ్రామాలకు చోటు లేదని నిజం బయటకు వచ్చి తీరుతుందని విశ్లేషించారు ఉండవల్లి అరుణ కుమార్ .రఘురామ కృష్ణం రాజు ఎపిసోడ్ లో జగన్ తగ్గి వ్యవహరిస్తే ఇన్ని సమస్యలు వచ్చేవి కావన్నారు ఉండవల్లి అరుణ కుమార్ . సిబిఐ జెడి కి వ్యతిరేకంగా జగన్ కోసం గతంలో పోరాటం చేసిన రఘురామ తో వివాదం విచిత్రంగా కనిపిస్తుందన్నారు. దీనిపై మహాభారతంలో గర్వంతో దుర్యోధనుడు చావు కొని తెచ్చుకున్న తీరును పాండవులు తప్ప అందరు భీముడి గర్వం వల్ల చనిపోయిన పురాణం ఒకపాఠం గా గుర్తుపెట్టుకోవాలన్నారు ఉండవల్లి అరుణ కుమార్ . గతంలో వైఎస్ ఢిల్లీ లో ఆంధ్రాభవన్ ముందు టిడిపి కి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న సమయంలో వెనుక దారిలో అక్కడి సిబ్బంది కొందరిని బయటకు పంపారని తెలుసుకుని ఒక వ్యక్తిని కొట్టారని అయితే తెలుగుదేశం వారు వారిని ధర్నా చేయమని చెప్పడం అసలు సమస్య పక్కకు పోయి ఆ అంశం ప్రధానం కావడంతో ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి కౌగలించుకుని వైఎస్ క్షమించమనడం ఆయనకు మరింత గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తు చేశారు. పెద్దవారిగా ఉండేవారు చిన్నవారిపట్ల తగ్గి వ్యవహరిస్తే విజేతలుగా నిలుస్తారనడానికి వైఎస్ ఆర్ నే ఉదాహరణ అన్నారు ఆయన. ఇలా తండ్రి చరిత్ర తెలుసుకుంటే జగన్ ఇలాంటి తప్పులు చేయరని ఇప్పటికి రఘురామ కృష్ణం రాజు విషయంలో పంతాలకు పోకుండా అహంకారం వీడి సమస్యకు తెరదించేందుకు చొరవ చూపాలని సూచించారు ఉండవల్లి అరుణ కుమార్ . లేనిపక్షంలో పార్లమెంట్ లో జరిగే పెద్ద అల్లరి జగన్ తెచ్చుకున్న పేరుకు మచ్చ తెచ్చేదే అవుతుందన్నారు అరుణ కుమార్.

## రైతు రుణమాఫీ పేరుతో చంద్రబాబు మోసం

తిరుమల టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, లోకేష్ తో పాటు తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పైన ఎమ్మెల్యే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రత్యర్థి పార్టీల రాజకీయ ఆరోపణలపై ఆఎ స్పందించారు. రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసి మొదటి సంతకాన్ని చంద్రబాబు అపహాస్యం చేశారని అన్నారు. చంద్రబాబు హయాంలో కెసిఆర్ నీళ్ల విషయంలో ఏపీకి అన్యాయం చేసినా అడిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమ ను ఉద్దేశించి ఉమా అక్క అంటూ వ్యాఖ్యానించారు. అలాగే రేవంత్ రెడ్డి పైన తీవ్రంగా మండిపడ్డారు రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీ సిద్ధాంతాలు పక్కనబెట్టి చంద్రబాబు పనిచేస్తూ కోవర్టు రెడ్డి గా మారారని విమర్శించారు. జగన్ ,కేసిఆర్ లు తన ఇంట్లో నీళ్ల ఒప్పందాలు చేసుకున్నారని అబద్ధపు ఆరోపణలు చేయడం తగదన్నారు. తమిళనాడులో దైవదర్శనానికి వెళుతూ నగిరి లో మార్గ మధ్యలో ఉన్న తన ఇంటికి కేసీఆర్ వచ్చారని తెలిపారు. చంద్రబాబు హయాంలో కెసిఆర్ ఇంటికి ఆహ్వానించి 28 రకాల వంటలతో భోజనం పెట్టిన సంగతి మర్చిపోయారా అంటూ వ్యాఖ్యానించారు.

## సెల్ఫీ సరదాకు మూడు ప్రాణాలు బలి

చిత్తూరు సెల్ఫీ సరద ముగ్గురు యువకుల మృతి చెందిన ఘటన చిత్తూరు జిల్లా వరదయ్యపాళెం మండల పరిధిలోని ఉబ్బలమడుగు పర్యాటక కేంద్రం వద్ద చోటు చేసుకుంది.తమిళనాడు చెన్నైకు చెందిన లోకేష్ భార్య ప్రియ తో కలిసి ప్రముఖ పర్యాటక కేంద్రానికి వచ్చారు. మార్గం మధ్యలో గుమ్మడి పూండి నుండి తమ స్నేహితులు కార్తీక్ , యువరాజ్ , బాలాజీ లను వెంటతీసుకుని వచ్చారు.కరోనా లాక్ డౌన్ అమలులో ఉండటంతో ఉబ్బల మడుగు పర్యాటక కేంద్రం లోనికి అటవీశాఖ సిబ్బంది వీరిని అనుమతించలేదు.దీంతో పక్కనే ఉన్న తెలుగు గంగా కాలువ వద్ధకు వెళ్ళారు. వీరిలో యువరాజ్ సెల్ఫీ తీసుకుంటూ కాలు జారీ ప్రమాదవ శాత్తు తెలుగు గంగా కాలువలో పడిపోయాడు. ఇది గమనించిన లోకేష్ ,కార్తీక్ ,బాలా జీ స్నేహితుడిని కాపాడాలని వెనువెంటనే కాలువలోకి దూకారు. యువరాజు ఎలాగో ప్రాణాలతో బయటపడ్డాడు.యువరాజు కోసం కాలువలో దూకిన లోకేష్ , కార్తీక్, బాలాజీ నీటి ప్రవాహ తాకిడికి మృత్యువాత పడ్డారు.ప్రియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్యాప్తు చేపట్టిన పోలీసులు సత్యవేడు మండలం లోని రాజగోపాలపురం వద్ధ తెలుగు గంగా కాలువలో ఇద్దరి మృతదేహాలను గుర్తించి వెలికి తీశారు. మరొకరి మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## నగరంలో డీ సిల్టేషన్ చేపట్టాలి

### కమిషనరు కలిసి వినతి పత్రం అందచేసిన టీడీపీ నేతలు

రాజమహేంద్రవరం చిన్నపాటి వర్షానికే నగరంలోని రోడ్లన్నీ జలమయం అవుతున్నాయని, దానికి కారణం నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమేనని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఈ మేరకు వారు నగరపాలక సంస్థ కమిషనర్ను కలిసి వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్తంగా ఉందన్నారు. శానిటేషన్ సక్రమంగా చేయడం లేదని, అలాగే డ్రైనేజీల్లో సిల్ట్ సరిగ్గా తీయడం లేదని, ఆ కారణంగా చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగి వర్షపునీరు రోడ్లపై ప్రవహిస్తోందని తెలిపారు. శానిటేషన్ విభాగంలో సిబ్బంది కొరత కూడా ఇందుకు ఒక కారణమన్నారు. గోదావరిలో పిండ ప్రదానం కార్యక్రమాలు చేసుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి యాత్రికులు రాజమహేంద్రవరం వస్తుంటారని, అలాగే ముఖ్యమైన రోజుల్లో గోదావరి పుణ్య స్నానాలు ఆచరించే వారు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నగరంలో గోదావరి నదీ వెంబడి ఉన్న స్నానపు ఘాట్లను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నగర పాలక సంస్థపై ఉందన్నారు. అలాగే స్థానిక 4వ డివిజన్ చిన్న మసీదు నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మూడు కల్వర్టులు నిర్మించాలని కమిషనర్ను కోరారు. అల్యూమినియం అసోయేషన్ వారు సమస్యలు పరిష్కరించాలని, ఆర్చరీ వారికి శిక్షణ తీసుకునేందుకు వారి అభ్యర్ధన మేరకు స్థలం కేటాయించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ, టీడీపీ నాయకులు కరగాని వేణు, బేసరి చిన్ని తదితరులు వారి వెంట ఉన్నారు.

# ఏపీకి మాంచి కాంగ్రెస్ లీడర్ కావాలి

విజయవాడ, జూలై 9, (న్యూస్ పల్స్)కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఉంది అంటే ఉంది అనే జవాబు చెప్పాలి. ఎన్నికలలో ఈవీఎంలలో కనిపిస్తుంది. అపుడపుడు ఆ పార్టీ నాయకుల ప్రెస్ మీట్లలో, ప్రెస్ నోట్లలో కనిపిస్తుంది. అలా ఏపీ కాంగ్రెస్ ని తయారు చేసిన ఘనత అచ్చంగా అధినాయకత్వానిదే. అహంకారంతో అతి తెలివితో రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ని ఈ దశకు తీసుకు వచ్చింది హై కమాండ్. తెలంగాణా ఇచ్చినా కూడా రెండు సార్లు తెలంగాణాలో ఓడింది. ఈసారి అయినా గెలుస్తుంది అన్నది లేదు కానీ కొంతలో కొంత అక్కడ నయం. మరి ఏపీలో కాంగ్రెస్ పరిస్థితిని ఎవరూ కొత్తగా చెప్పనక్కరలేదు.ఏపీలో కాంగ్రెస్ కి కొత్త ఆశలేవీ లేకపోయినా జగన్ మీద మోజు జనాలలో తగ్గితే తమకు అదే రాజమార్గం అవుతుంది అని ఆలోచిస్తోందిట. ఏపీలో జగన్ పవర్ లోకి వచ్చాడు కానీ నమ్ముకున్న రెడ్లకు మాత్రం అన్యాయం జరిగింది. బహుశా ఇదే కాంగ్రెస్ లో కొంత నమ్మకం పెంచి ఉండాలి. కాంగ్రెస్ అంటే రెడ్ల పార్టీగా పేరు. అందువల్ల రెడ్లను మళ్ళీ ఆకట్టుకోవాలని చూస్తోంది అంటున్నారు. తెలంగాణాలో చురుకైన నేతగా రేవంత్ రెడ్డిని తెచ్చిన కాంగ్రెస్ లో ఏపీలో కూడా పగ్గాలు రెడ్డికి ఇవ్వాలని చూస్తోందిట. మరి ఆ రెడ్డి కోసమే సెర్చ్ చేస్తోందని టాక్.తెలంగాణాలో రేవంత్ రెడ్డిని పెట్టడం ద్వారా చంద్రబాబుకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అంటున్నారు. రేపటి రోజున సమీకరణలు మారి చంద్రబాబు బీజేపీ మైకం నుంచి బయట పడితే అటు తెలంగాణా మాటెలా ఉన్నా ఇటు ఏపీలో మాత్రం చేయి కలిపేందుకు కాంగ్రెస్ రెడీగా ఉందిట. సంధానకర్తగా రేవంత్ రెడ్డి ఎటూ ఉంటాడు. ఇక ఇద్దరికీ ఉమ్మడి శత్రువుగా జగన్ ఉంటాడు కాబట్టి ఈ కలయిక కల మాత్రం కాబోదు అంటున్నారు. పైగా యాంటీ మోడీ కూటమికి 2024 కి ముందు ఒక రూపూ రేఖా వస్తే మాత్రం కచ్చితంగా చంద్రబాబు కాంగ్రెస్ తో చేతులు కలుపుతాడు అంటున్నారు. అందుకోసమే కొంత బలం పెంచుకోవడానికి ఏపీలో రెడ్లను కాంగ్రెస్ దువ్వుతోంది అంటున్నారు.ఇక్కడ ఒక పాయింట్ ఉంది. ఏపీలో కాంగ్రెస్ బలం అంతా వైసీపీలో ఉంది.

ఆ పార్టీ వీక్ అయితేనే కాంగ్రెస్ కి ఉనికీ గుర్తింపూ వస్తాయి. మరి జగన్ నుంచి ఓటు బ్యాంక్ తెచ్చుకోవడం ఎలా. ఇదే కాంగ్రెస్ కి అతి పెద్ద టాస్క్. అయితే జగన్ ఏలుబడిలో చేసిన తప్పులు పొరపాట్లే అస్త్రంగా విరుచుకుపడితే కొన్నాళ్ళకు అయినా ఆ ఓట్లు తమ వైపు మళ్ళుతాయని ఆశ. ఇక ప్రత్యేక హోదా ఆయుధాన్ని కూడా బయటకు తీయడం ద్వారా జగన్ మీద వ్యతిరేకత రాజేయాలని కూడా కాంగ్రెస్ కి ప్లాన్స్ ఉన్నాయట. మొత్తానికి ఉమెన్ చాందీ అనే ఆయన ఇపుడు అర్జంటుగా ఏపీ టూర్ వేస్తారట. ఆయన ఎటూ కేళా ఎన్నికలు అయి ఖాళీగా ఉన్నారు కాబట్టి జగన్ మీద గట్టిగా పోరాడే వారిని వెతికి పట్టుకుంటే మాత్రం పీసీసీ చీఫ్ గా ఆయన్ని నియమించడం ఖాయం. అయితే ఆ నాయకుడు రెడ్డి అయితేనే మరీ మంచిది అన్నదే కాంగ్రెస్ ఆలోచన

# మీ కుటుంబ సభ్యులే కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసారు

### మీ బిడ్డల గురించి మార్కెటింగ్ మానుకోండి
### విజయమ్మ వ్యాఖ్యలపై మండిపడ్డ శైలజానాథ్



విజయవాడ జూలై 9 ఏపీ పీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తాజాగా కాంగ్రెస్ పార్టీపై విజయమ్మ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు.తన కుమార్తె తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేస్తున్న వేళ.. విజయమ్మ కీలక వ్యాఖ్యలు చేయటం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీపై ఆమె విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తమ కుటుంబాన్ని రోడ్డును పడేసిందంటూ విజయమ్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచనలంగా మారాయి. దీనిపై సాకే శైలజానాథ్ తీవ్రంగా స్పందించారు. విజయమ్మ వ్యాఖ్యల్ని తాను ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విజయమ్మపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి మీ కుటుంబ సభ్యులే ద్రోహం చేశారంటూ ఎదురుదాడికి దిగారు.“విజయమ్మ చర్యతో వైఎస్సార్ ఆత్మక్షోభిస్తుంది. వైఎస్సార్ పేరును అమ్ముకోవటం మానుకోండి విజయమ్మ గారు. మీ బిడ్డల గురించి మార్కెటింగ్ మానుకోండి” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే.. శైలజానాథ్ వ్యాఖ్యల్ని పలువురు తప్పు పడుతున్నారు. దివంగత మహానేత వైఎస్ మరణం తర్వాత.. కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాల్ని గుర్తు చేసుకోవాలని చెబుతున్నారు. తండ్రి మరణంతో వేదనతో పలువురు తనువు చాలించిననేపథ్యంలో.. అలాంటి వారిని ఓదార్చేందుకు వీలుగా ఓదార్పు యాత్రను చేపట్టటం.. దీన్ని అధిష్ఠానం తీవ్రంగా పరిగణించటం తెలిసిందే. ఆ సందర్భంగానే జగన్ మీద చర్యలు తీసుకుంది కాంగ్రెస్ పార్టీ.వైఎస్ లాంటి మహానేత మరణించినప్పుడు.. ఆయన కుటుంబ సభ్యులు ఓదార్పుయాత్రను చేపడితే వచ్చే నష్టం ఏమిటన్న వాదన అప్పట్లో బలంగా వినిపించేది. అంతేకాదు.. కాంగ్రెస్ నేతల దన్ను ఉన్న జగన్ ను ముఖ్యమంత్రిని చేసే విషయంలో కాంగ్రెస్ అనుసరించిన విధానాన్ని పలువురు తప్పు పడతారు. తాము చెప్పినట్లుగా వినాలన్న అల్టిమేటంతో పాటు.. హెచ్చరికలు తెలిసిందే. ఇలాంటివి చోటు చేసుకున్న తర్వాతే కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ జగన్ బయటకు వచ్చారే కానీ.. మరో కారణంతో కాదన్న విషయాన్ని సాకే శైలజానాథ్ మర్చిపోకూడదని హితవు పలుకుతున్నారు.

# జగన్ ఆరోపణలు బాధ్యతారాహిత్యం

అనంతపురం : రాయదుర్గం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు నిందలు వేయడం మీద టిడిపి హిందూపురం పార్లమెంటు అధ్యక్షులు, పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బి కే పార్ధసారథి ఘాటుగా స్పందించారు. చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాంక్షించారని, 16000 కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, కావాల్సిన అన్ని భవనాలు నిర్మించారని తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టును దాదాపు 70% పూర్తి చేసినా, ఇప్పుడు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఒక్క అడుగు కూడా ముందుకు పోనీ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వం నుండి

జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టుకు నిధులు తీసుకురాలేదని తెలిపారు. రాయలసీమ సస్యశ్యామలం చేసేందుకు ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు హంద్రీనీవా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. తరువాత చంద్రబాబు కృషి వల్ల త్వరితగతిన నిధులు తెచ్చి గొల్లపల్లి రిజర్వాయర్ కు నీళ్ళు తెచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వముదే అని చెప్పారు. ఈ గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కీయా కార్ల కంపెనీ 13000 కోట్ల రూపాయలతో వెనుకబడిన అనంతపురం జిల్లాలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ అని జగన్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ యువతను రోడ్డుపై పడ వేశారు అని తెలిపారు. ప్రతి రోజూ కేంద్ర ప్రభుత్వ కాళ్ల పైన పడి అప్పుల కోసం తిప్పలు పడుతున్నారు అని, జగన్ ప్రభుత్వం 41000 కోట్ల రూపాయలకు లెక్కలు లేవని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిచ్చి తుగ్లక్ పరిపాలన చేస్తున్నట్లు ఉందని, 3 రాజధానులు అని చెప్పి ఆ ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. పెట్రోలు, డీజిల్ ధరలు రోజురోజుకూ విపరీతంగా పెంచి, సామాన్య ప్రజల పైన భారం పడుతోంది. కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పన్ను తక్కువ ఉండడం వల్ల అక్కడ పెట్రోలు, డీజిల్ ధరలు తక్కువ ధరకే లభిస్తుంది. కేరళ ముఖ్యమంత్రి పెట్రోలు ధర మీద 9 రూపాయలు పన్ను తగ్గించారు.

## పంటపొలాల్లో దాచిన మద్యం స్వాధీనం

మైలవరం జూలై 9, (న్యూస్ పల్స్)పంటపొలాల్లో దాచిన మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మినీ వ్యాన్ లో లోడ్ చేసి పంటపొలాల్లో నిలిపి ఉన్న వాహనంలో తెలంగాణ మద్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1125 మద్యం బాటిళ్ళు, ఒక మినీ వ్యాన్, ద్విచక్ర వాహనం, మూడువేల రూపాయల నగదుతో పాటు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. లక్షా 54వేల రూపాయల విలువ గలిగిన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు మైలవరం డివిజన్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి.నారాయణ స్వామి తెలిపారు..

## మోడీ చిత్రపటానికి పాలభిషేకం

విజయవాడ జూలై 9, (న్యూస్ పల్స్)దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కేంద్రప్రభుత్వం లో బిసిలకు ప్రాదన్యత కల్పించిన నరేంద్రమోడి కి బిజెపి ఒబిసి మోర్చ నేతలు పాలాబిషేకం నిర్వహించారు. విజయవాడ లో జ్యోతిరావు పూలే విగ్రహం సాక్షిగా మోడి చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు. భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బిట్రా వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్గంలో 27మంది బిసిలు మంత్రులు గా 70సంవత్సరాల దేశ చరిత్రలో ఎన్నడు లేదు. దేశంలో ఉన్న బిసిలు ప్రదాని మోడికి ఋణ పడి ఉంటారు. బిసి కమిషన్ కు చట్టబద్ధత కల్పించి సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. కుల నాయకత్వం లేని పార్టీ ఒక్క బిజెపి మాత్రమే. యువత పెద్ద ఎత్తున బిజెపి పట్ల ఆకర్షితులవుతున్నారు. ఓబిసి మోర్చ తరుపున ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసుకోవటం శుభపరిణామమని అన్నారు. భవిష్యత్ లో బిసిలకు సామాజిక న్యాయం బిజెపి ద్వారానే సాధ్యపడుతుంది. కేంద్ర మంత్రవర్గ విస్తరణలో ఓబీలకు అత్యధికంగా మంత్రులుగా స్తానం కల్పించిడం బిసిల పట్ల ప్రదానికి ఉన్న ప్రే అబిమానం తెలుపుతుంది. జ్యోతిరావు పూలే,అంబేద్కర్, ల తరువాత బిసిలు మోడికి ఋణపడి ఉంటారని అన్నారు.

## దిశా ద్వారా సమాచారం

### యువతిని కాపాడిన పోలీసులు

గుంటూరు జూలై 9, (న్యూస్ పల్స్) గుంటూరు జిల్లా లో ఒక యువతి దిశా యాప్ కు పంపిన సమాచారంతో పోలీసులు వెంటనే స్పందించారు. రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామానికి చెందిన యువతి తన సోదరుడితో కలసి శుక్రవారం కోటప్పకొండ దర్శనానికి వెళ్లింది. అక్కడ కొంతమంది ఆకతాయిలు ఆ యువతిని వేధిస్తుండగా ఆ యువతి తన మొబైల్ లో దిశా యాప్ ద్వారా పోలీసులకు సమాచారం అందజేసింది. 15 నిమిషాల్లో నర్సరావుపేట రూరల్ ఎస్సై లక్ష్మీ నారాయణ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఆకతాయిలు నుంచి యువతిని రక్షించారు. అ సమయం లో దిశ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో దిశ యాప్ గురించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తుండగా దిశా యాప్ ద్వారా కంప్లైంట్ రావడంతో హుటాహుటిన రూరల్ ఎస్ఐ వెళ్లి ఆకతాయిల నుంచి యువతి ని కాపాడారు.

## పుణ్యక్షేత్రంలో రాజకీయాలు మాట్లాడటం విడ్డూరం,విచారకరం

విజయవాడ జూలై 9, (న్యూస్ పల్స్)నగరి శాసనసభ్యులు రోజా ఈ రోజు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో దర్శనానికి వచ్చిన తర్వాత రాజకీయాలు మాట్లాడటం, రాజకీయ విమర్శలు చేయడం పవిత్ర పుణ్యక్షేత్రం పవిత్రతని అపవిత్రం చేయడమే అవుతుందని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ పి.సప్తగిరి ప్రసాద్ విమర్శించారు. తిరుమల క్షేత్రంలో రాజకీయాలు మాట్లాడకూడదు, రాజకీయ విమర్శలు చేయకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ కూడా వచ్చిన ప్రతిసారీ ఈ విధంగా రాజకీయ విమర్శలు చేసి కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీయడం అవుతుంది ! .దేవినేని ఉమ గారిని లోకేష్ బాబు గారిని చంద్రబాబుగారు పైన వ్యక్తిగత విమర్శలు చేసి తిరుమల క్షేత్రాన్ని రాజకీయ క్షేత్రంగా మార్చడం రోజాగారికి సర్వసాధారణమైపోయింది! .రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరీమణి అయిన షర్మిల స్వయానా తన రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకే భోజనాలు తినడానికి, మిఠాయిలు పిలిపించుకోవడానికి సమయం ఉంటుంది! కానీ కృష్ణా జలాలపై రెండు నిమిషాలు కూర్చొని మాట్లాడుకోవడానికే సమయం లేదా? అని షర్మిల ప్రశ్నించినట్టు వంటి ప్రశ్నకి రోజా గారు ఏం సమాధానం చెబుతారని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి సూటిగా ప్రశ్నిస్తున్నాము? తిరుమల క్షేత్రంలో రాజకీయ విడ్డూరం విచారకరమని అన్నారు.

## ఉనికి కోసమే టీడీపీ ధర్నాలు

### ఎమ్మెల్యే దోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం జూలై 9, (న్యూస్ పల్స్) రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలకు 30 లక్షల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసాం, అదేవిధంగా 15 లక్షల 60 వేల జగనన్న ఇల్లు ఇస్తున్నామని ఎమ్మెల్యే దోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. జగన్న ఇల్లు మంజూరు అయిన లబ్దిదారులు వారే స్వయంగా ఇల్లుకట్టుకోవచ్చు లేదా 1లక్ష 40 వేల రూపాయల మెటీరియల్ మేమే అందిస్తాం. లబ్ది దారులకు ఇసుక , కంకర , లేబర్ ని కూడా అందిస్తాం. జగన్న ఇళ్ల నిర్మాణ సమయంలో కంకర క్రషర్ యాజమాన్యాలు ధరలు పెంచకుండా మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి. రాజశేఖర్ రెడ్డి అంటేనే రైతు. రైతుని రాజును చేయాలని ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి ది. తెలంగాణ ప్రజలు నీళ్లు చూస్తున్నారు అంటే అది రాజశేఖర్ రెడ్డి కృపనే. ప్రాజెక్టుల దోపిడీ లకు పాల్పడిన వ్యక్తి చంద్రబాబుది. రెయిన్ గన్ లతో అనంతపురం జిల్లాలో 2 లక్షల హెక్టార్లలో పంటలు పండిచామని జిల్లా లో ఉన్న టీడీపీ నాయకులు గొప్పలు చెప్పుకున్నారు. ఉనికి కోసమే టీడీపీ నాయకులు పొల్లాలో కూర్చొని ధర్నాలు చేస్తున్నారు. రైతుల కోసం కాదు. జగన్ పేరుకూడా ఉచ్చరించుకోవడానికి టీడీపీ నాయకులు అర్హత లేదు. సీఎం జగన్ పై అవాకులు చివాట్లు చేస్తే 2024 సంవత్సరనీ లో వచ్చే ఎన్నికల్లో టీడీపీకి 23 సీట్లు కూడా రావని అయన అన్నారు.

## రౌతలపూడిలో టీడీపీ బృందం..అడ్డుకున్న పోలీసులు

రాజమండ్రి జూలై 9, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా నేడు ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడిలో అక్రమ బాక్సైట్ తవ్వకాలు జరుగుతున్నాయనే అభియోగంపై పరిశీలించడానికి టిడిపి ప్రతినిధి బృందం బయలుదేరింది. విశాఖ జిల్లాలో బాక్సైట్ తవ్వకాలను గిరిజనులు వ్యతిరేకిస్తున్నారనే ఉద్దేశంతో తూర్పుగోదావరి జిల్లా వైపు నుండి తవ్వకాలు జరుపుతున్నారని బృందం ఆరోపించింది. టిడిపి నేతలు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప నేతృత్వంలో వెళ్ళుతున్న టిడిపి ప్రతినిధి బృందాన్ని రౌతులపూడి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు టీడీపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరిగింది.

# ఆధికారుల హామితో ఛలో ముచ్చుమర్రి కార్యక్రమం రద్దు

నంద్యాల జూలై 9, (న్యూస్ పల్స్) నంద్యాల పట్టణంలో శుక్రవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో వంకిరి రామచంద్రుడు మాట్లాడుతూ ఉన్నతాధికారులు,జలవనరుల శాఖ అధికారులు కర్నూల్ డీయస్పీ హామీ మేరకు రద్దు చేయడమైనదని తెలిపారు. సీ యమ్ ఓ ద్రుష్టీ.కి తీసుకొని వెళ్లి త్వరలో త్రాగునీరు విడుదల చేస్తాము అని హామీ ఇవ్వడంతో ముచ్చుమర్రి కి పోవడం లేదని తెలిపారు. రాయలసీమ ఉద్యమకారులు,ఆయకట్టు రైతులు,విద్యార్థి యువజన సంఘాల నేతలు ప్రజలు ఎవరు రేపటి కార్యక్రమంకు రావద్దు అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు బహిరంగ సభల్లో రాయలసీమకు కృష్ణా జలాలను తరలిస్తామని చెప్పడం హర్శించదగ్గ విషయం అని అన్నారు. రాయలసీమ విద్యార్థి,యువజన జేఏసీ నేతలు ముచ్చుమర్రి ద్వారా హంద్రీనీవా, కేసి కెనాల్ కి నీళ్లు విడుదల చేయాలని కోరుతూ తలపెట్టిన చలో ముచ్చుమర్రి కార్యక్రమమును కర్నూలు నగర డీఎస్పీ కే వి మహేష్ సూచన మేరకు మరియు హంద్రీనీవా సుజల స్రవంతి సిర్కిల్?1 సీఇ అండ్ యసీ నాగరాజా ,ఈఈ రెడ్డి శేఖర్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి నీటిని విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినందుకు మరియు కోవిడ్ 3వ వేవ్ వస్తున్న నేపద్యంలో మరియు కోవిడ్ -19 నిబందనల దృష్ట్యా ప్రస్తుతం చలో ముచ్చుమర్రి ఎత్తిపోతల కార్యక్రమం రద్దు చేస్తూన్నట్లు రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జెఏసి నేతలు రాజునాయుడు , రామచంద్రుడు , ఓబులేసు , రియాజ్ , వెంకట్ , రవీంద్రనాయక్ లు తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాజెక్టులకు కృష్ణా నది జలాలను విడుదల చేస్తాము అని బహిరంగ సభల్లో ప్రకటన చేయడం హర్శించదగ్గ విషయం అని వారు అన్నారు.

వంకిరి రామచంద్రుడు

# ఉద్యోగాల కోసం ర్యాలీ


కాకినాడ జూలై 9, (న్యూస్ పల్స్) నిరుద్యోగ, విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతన జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కాకినాడ భానుగుడి సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా, దేవాలయం వీధి, బాలాజీ చెరువు మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భానుగుడి సెంటర్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడానికి, బైక్ ర్యాలీ నిర్వహించడానికి పర్మిషన్ లేదని టూ టౌన్ పోలీసులు విద్యార్థి, యువజన సంఘము నాయకులను అరెస్ట్ చేసి కేసులు పెడతామని హడావడి చేశారు. విద్యార్థి యువజన సంఘం నాయకులు భయపడకుండా నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.జి సూరిబాబు, టి.రాజా, ఏ.వై ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వై.బాబి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కే. శ్రీ సూర్య, తెలుగు యువత నగర అధ్యక్షులు సిహెచ్ రవి కుమార్, స్టూడెంట్ యూనిటెడ్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు టి పండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 18న ప్రకటించిన జాబ్ క్యాలెండర్ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి రాకముందు టిడిపి ప్రభుత్వం విద్యార్థులను, యువకులకు తీవ్ర అన్యాయం చేస్తుందని రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతోందని పాదయాత్రలో పెద్ద గా అరచి ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న పోస్టులు కూడా భర్తీ చేయడం లేదని విమర్శించారు. యువజన, శ్రామిక, రైతు (వైయస్సార్) పార్టీ అధికారుల్లో రావడం కోసం ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తామని హామీ ఇచ్చి నేడు అమలు చేయడం లేదన్నారు. వైయస్సార్ పార్టీ పేరులో యువజనులు పెట్టుకుని అదే యువజన లు అభివృద్ధికి కృషి చేయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1లక్షా 83 వేల పోస్టులు ఖాళీలు ఉంటే జాబ్ క్యాలెండర్ లో కేవలం 10,143 పోస్టులే ప్రకటించడం దారుణమన్నారు. జాబ్ క్యాలెండర్లో ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు 450, గ్రూప్ వన్, గ్రూప్ టు పోస్టు 36 మిగిలిన పోస్టులన్నీ వైద్య రంగానికి, లెక్చరర్ కు సంబంధించిన పోస్టులు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే భర్తీ చేయడం లేదని విమర్శించారు. నాడు నేడు పేరుతో పాఠశాలలో రంగులు వేసిన పాఠాలు చెప్పేపారిశ్రామిక అభివృద్ధి కోసం మాట్లాడడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు తీవ్ర నిరాశ చెంది రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు అర్ధరాత్రి ఇంటికి వెళ్లి నిరుద్యోగులు, విద్యార్థి, యువజన నాయకులను అరెస్టు చేసి వాళ్ల కుటుంబాల్ని తీవ్ర భయాందోళనకు గురి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా గా నిరసన తెలియ చేస్తుంటే నిరంకుశంగా పోలీసులు పెట్టే అణచి వేద్దమని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని అన్నారు. దేశంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను అమ్మేస్తుంటే జగన్ ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండటం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం నూతన జాబ్ క్యాలెండరు 50వేల పోస్టులతో ప్రకటించకపోతే విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున చలో విజయవాడ పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు టీ మణికంఠ సాయి, ఆర్ రవీంద్ర, హరీష్, ఈశ్వర్ ప్రసాద్, జేఏసీ నాయకులు పణ్ణిపా, డివైఎఫ్ఐ నాయకులు జి శ్రీనివాస్, సత్తిబాబు , ఏ వై ఎఫ్ ఐ నాయకులు నాని, నాగభూషణం, జీవన్, సిహెచ్ సతీష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సన్నీ కిరణ్, తెలుగు యువత నాయకులు గడ్డం పూర్ణ చంద్ర శేఖర్, కొండబాబు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# కంటిచూపునకు కాసిని జాగ్రత్తలు



ఒకప్పుడు వృద్ధాప్యంలో కళ్లజోళ్లు వచ్చేవి. ఒత్తిడి, ఆహారలోపం, కంప్యూటర్ వాడకం లాంటి కారణాలతో పిన్న వయసులోనే చూపు తగ్గిపోతోంది. దీనికి ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలేంటో చూద్దాం... ఒకప్పుడు వృద్ధాప్యంలో కళ్లజోళ్లు వచ్చేవి. ఒత్తిడి, ఆహారలోపం, కంప్యూటర్ వాడకం లాంటి కారణాలతో పిన్న వయసులోనే చూపు తగ్గిపోతోంది. దీనికి ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలేంటో చూద్దాం... ఒకప్పుడు వృద్ధాప్యంలో కళ్లజోళ్లు వచ్చేవి. ఒత్తిడి, ఆహారలోపం, కంప్యూటర్ వాడకం లాంటి కారణాలతో పిన్న వయసులోనే చూపు తగ్గిపోతోంది. దీనికి ప్రత్యామ్నాయాలు, పరిష్కారాలేంటో చూద్దాం... చూ పు బాగుంటేనే ఇంటాబయటా పనులన్నీ చక్కబెట్టుకోగలం. అందుగ్గానూ మొట్టమొదట చేయాల్సింది సంపూర్ణ పోషకాహారం తినడం. పాలు, పెరుగు, వెన్న, గుడ్డు, క్యారెట్, టమాట, బీన్స్, చిలగడదుంప, మామిడి, కమలా, ద్రాక్ష, బ్రొకొలి, అక్రోట్లు, జీడిపప్పు, చీజ్ మొదలైన ఎ-విటమిన్ అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. చూ చూ పు బాగుంటేనే ఇంటాబయటా పనులన్నీ చక్కబెట్టుకోగలం. అందుగ్గానూ మొట్టమొదట చేయాల్సింది సంపూర్ణ పోషకాహారం తినడం.పాలు, పెరుగు, వెన్న, గుడ్డు, క్యారెట్, టమాట, బీన్స్, చిలగడదుంప, మామిడి, కమలా, ద్రాక్ష, బ్రొకొలి, అక్రోట్లు, జీడిపప్పు, చీజ్ మొదలైన ఎ-విటమిన్ అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. పు బాగుంటేనే ఇంటాబయటా పనులన్నీ చక్కబెట్టుకోగలం. అందుగ్గానూ మొట్టమొదట చేయాల్సింది సంపూర్ణ పోషకాహారం తినడం. పాలు, పెరుగు, వెన్న, గుడ్డు, క్యారెట్, టమాట, బీన్స్, చిలగడదుంప, మామిడి, కమలా, ద్రాక్ష, బ్రొకొలి, అక్రోట్లు, జీడిపప్పు, చీజ్ మొదలైన ఎ-విటమిన్ అధికంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి. కాటుక, ఐలైనర్లు నాణ్యమైనవే వాడాలి. లేదంటే కళ్ల సమస్యలు రావచ్చు. కాటుక, ఐలైనర్లు నాణ్యమైనవే వాడాలి. లేదంటే కళ్ల సమస్యలు రావచ్చు.కాటుక, ఐలైనర్లు నాణ్యమైనవే వాడాలి. లేదంటే కళ్ల సమస్యలు రావచ్చు. × × × కంప్యూటర్పై పని చేసేవాళ్లు తరచూ రెప్పలార్పుతూ ఉండాలి. ప్రతి 20 నిమిషాలకూ చూపును మళ్లించి 20 అడుగుల దూరానున్న వస్తువును 20 క్షణాలపాటు చూడాలి.కంప్యూటర్ స్క్రీన్ కంటికి కనీసం 20 అంగుళాల దూరంలో ఉండాలి. స్క్రీన్ పైభాగం కళ్లకి కాస్త దిగువన ఉండేలా అమర్చుకోవాలి. గ్లేర్ పడకుండా చూసుకోవాలి. కంప్యూటర్పై పని చేసేవాళ్లు తరచూ రెప్పలార్పుతూ ఉండాలి.ప్రతి 20 నిమిషాలకూ చూపును మళ్లించి 20 అడుగుల దూరానున్న వస్తువును 20 క్షణాలపాటు చూడాలి. కంప్యూటర్ స్క్రీన్ కంటికి కనీసం 20 అంగుళాల దూరంలో ఉండాలి. స్క్రీన్ పైభాగం కళ్లకి కాస్త దిగువన ఉండేలా అమర్చుకోవాలి. గ్లేర్ పడకుండా చూసుకోవాలి.కంప్యూటర్పై పని చేసేవాళ్లు తరచూ రెప్పలార్పుతూ ఉండాలి. ప్రతి 20 నిమిషాలకూ చూపును మళ్లించి 20 అడుగుల దూరానున్న వస్తువును 20 క్షణాలపాటు చూడాలి. కంప్యూటర్ స్క్రీన్ కంటికి కనీసం 20 అంగుళాల దూరంలో ఉండాలి. స్క్రీన్ పైభాగం కళ్లకి కాస్త దిగువన ఉండేలా అమర్చుకోవాలి.గ్లేర్ పడకుండా చూసుకోవాలి. కాంటాక్ట్ లెన్స్ వాడేవారు ముందు చేతులను శుభ్ర పరచుకోవాలి. లేదంటే ఇన్ఫెక్షన్లు వస్తాయి. కాంటాక్ట్ లెన్స్ వాడేవారు ముందు చేతులను శుభ్ర పరచుకోవాలి.లేదంటే ఇన్ఫెక్షన్లు వస్తాయి. కాంటాక్ట్ లెన్స్ వాడేవారు ముందు చేతులను శుభ్ర పరచుకోవాలి. లేదంటే ఇన్ఫెక్షన్లు వస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు మందులు క్రమం తప్పక వాడాలి.లేదంటే కంటిచూపు తగ్గే ప్రమాదముంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు మందులు క్రమం తప్పక వాడాలి. లేదంటే కంటిచూపు తగ్గే ప్రమాదముంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు మందులు క్రమం తప్పక వాడాలి.లేదంటే కంటిచూపు తగ్గే ప్రమాదముంది. చూపులో ఇబ్బంది కలిగినా, ఇతరత్రా కంటి సమస్యలు వచ్చినా జాప్యం చేయకుండా కళ్ల డాక్టరును సంప్రదించాలి. చూపులో ఇబ్బంది కలిగినా, ఇతరత్రా కంటి సమస్యలు వచ్చినా జాప్యం చేయకుండా కళ్ల డాక్టరును సంప్రదించాలి. చూపులో ఇబ్బంది కలిగినా, ఇతరత్రా కంటి సమస్యలు వచ్చినా జాప్యం చేయకుండా కళ్ల డాక్టరును సంప్రదించాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నిద్ర అవసరం. నిద్రలేమితోనూ చూపు సమస్యలు వస్తాయి. కళ్లకు వ్యాయామం అవసరం.తల కదపకుండా అన్నివైపులకూ చూపు సారించే కంటి వ్యాయామం చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నిద్ర అవసరం. నిద్రలేమితోనూ చూపు సమస్యలు వస్తాయి.కళ్లకు వ్యాయామం అవసరం. తల కదపకుండా అన్నివైపులకూ చూపు సారించే కంటి వ్యాయామం చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నిద్ర అవసరం.నిద్రలేమితోనూ చూపు సమస్యలు వస్తాయి. కళ్లకు వ్యాయామం అవసరం. తల కదపకుండా అన్నివైపులకూ చూపు సారించే కంటి వ్యాయామం చేయాలి. ఎప్పుడైనా కళ్లు దురదగా అనిపిస్తే చల్లటి నీళ్లతో కడుక్కోవాలి


# స్టార్ హీరోయిన్ కి ఝులకిచ్చిన కుర్రహీరో




బాలీవుడ్ జంట విక్కీ కౌశల్-కత్రినా కైఫ్ మధ్య ప్రేమాయణం గురించి తెలిసిందే. ఆ ఇద్దరూ తమ బంధంపై ఏనాడూ మాట విప్పకపోయినా చెట్టాపట్టాల్ అంటూ తిరిగేయడం చాలాసార్లు మీడియా కంట పడింది. అంతా అనధికారికం. కానీ అధికారికంగా ఆ విషయాన్ని మాత్రం చెప్పరు. ఈ జంట సీరియస్ గా డేటింగ్ లో ఉన్నారంటూ కొలీగ్స్ లో గుసగుసలు వినిపిస్తూనే ఉంటాయి.తాజాగా ఓ అవార్డు ఫంక్షన్ లో అలాంటి సన్నివేశమే చోటు చేసుకుంది. అనిల్ కపూర్ కుమారుడు హర్షవర్ధన్ కపూర్ నోరు జారడంతో వారి డేటింగ్ విషయంపై మరోసారి క్లారిటీ దొరికినట్లు అయింది.సూర్య వంశీ ప్రమోషన్ లో బిజీగా ఉన్న కత్రినాను దర్శక నిర్మాత కరణ్ జోహార్- అక్షయ్ కుమార్ ఓ రేంజ్ లో ఆట పట్టించారు. కత్రినా ఇంట్లో ఏదో జరుగుతోంది అంటూ ఆటపట్టించారు. అదే అర్థం వచ్చేలా అక్షయ్ కుమార్ కూడా కామెంట్ చేసారు. ఇక అవార్డు ఫంక్షన్ లోవిక్కీ కౌశల్ నేరుగా ఓపెన్ అయిపోయారు. వేదికపై విక్కీ కౌశల్ హోస్ట్ గా ఉండగా..అదే సందర్భంలో అవార్డు అందించడానికి వచ్చిన ముందు వరుసలో కత్రినా మాజీ ప్రియుడు సల్మాన్ ఖాన్ కూర్చున్నారు.విక్కీ కౌశల్ ఏమనుకున్నాడో ఏమో గానీ...నేరుగా అతను విక్కీ కౌశల్ లాంటి కుర్రాడ్ని చూసి పెళ్లి చేసుకోవచ్చుగా అంటూ కత్రినను ప్రశ్నించాడు. దీంతో కత్రినా కాస్త ఆశ్చర్యానికి గురైనా ఆ తర్వాత పకపకా నవ్వుకుంది. ఇక సల్మాన్ ఖాన్ అయితే నవ్వుల్లో మునిగితేలారు. ఆ సందర్భంలో పక్కనే సల్మాన్ చెల్లులు అర్పిత కూడా కూర్చున్నారు. ఆమె భుజాలాపై వాలిపోయి మరీ సల్మాన్ నవ్వేయడం హైలైట్ అయ్యింది.

# మిషన్ మొదలైంది

'ఏ జెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు స్వరూప్.ఆర్.ఎస్.జె. ప్రస్తుతం 'మిషన్ ఇంపాజిబుల్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై నిరంజన్రెడ్డి, అన్వేష్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయిక తాప్సి ప్రధాన పాత్ర పోషిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. మంగళవారం నుంచి ఆమె చి త్రీ క ం ణ లో న ా పాల్గొంటున్నారు. హిందీలో వరుసగా సినిమాలు చేస్తున్న తాప్సి తెలుగులో 'ఆనందో బ్రహ్మ' తర్వాత చేస్తున్న చిత్రమిదే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ''ఒక ప్రేక్షకుడు తనని తాను చూసుకునేలా కథలు ఉండాలి. ఏడేళ్లుగా అలాంటి కథల్లోనే నేను భాగం అవుతున్నా. 'మిషన్ ఇంపాజిబుల్' అలాంటి కథతో రూపొందుతున్నదే. నాణ్యమైన చిత్రాల్ని ఎన్నుకోవడంలో ప్రేక్షకులు నాపై ఉంచిన నమ్మకాన్ని ఇలాంటి సినిమాల్లో భాగమైనప్పుడే నిలబెట్టుకోగలనని నమ్ముతుంటా. ఆకట్టుకునే కథతోపాటు, మంచి బృందం తోడుకావడంతో ఈ సినిమాని ఎంచుకున్నా" అన్నారు. దీనికి ఛాయాగ్రహణం: దీపక్ యరగర, సంగీతం: మార్క్ కె.రాబిన్, కూర్పు: రవితేజ గిరిజల, కళ: నాగేంద్ర.



తాప్సి





# అందాల భామలు మూడు ముక్కలాట

అందాల కథానాయికల ఆలోచనలు మారిపోయాయి. పాత రోజులు పోయి కొత్త రోజులొచ్చాయి. ఇప్పుడు అంతా డిజిటల్ మయం. ఇక్కడ కాసులు కురిపించుకునే తెలివితేటలే ముఖ్యం. అది పెద్ద తెర అయినా బుల్లితెర ఓటీటీ అయినా ప్యాకేజీ అందుకోవడం ముఖ్యం. కెరీర్ ని పొడిగించడం చాలా అవసరం. అందుకే తాము దేనికైనా సై అనేస్తున్నారు. ఇటీవల అగ్రకథానాయికలు పారితోషికం సరిగా కుదిరితే ఓటీటీలను విడిచిపెట్టడం లేదు.గత కొంతకాలంగా స్టార్ హీరోయిన్లు సమంత- కాజల్ - తమన్నా తమ వైఖరిని మార్చుకున్నారు. బాలీవుడ్ నాయికల తరహాలోనే భారీ ఓటీటీ ప్రాజెక్టుల్లో నటిస్తున్నారు. సమంత ఫ్యామిలీ మ్యాన్ 2 తో పెద్ద సక్సెస్ కాగా.. తమన్నా థ్రిల్లర్ బేస్డ్ సిరీస్ లో నటించి మెప్పించారు. కాజల్ కూడా ఓటీటీలో అడుగుపెట్టారు.ఆసక్తికరంగా కాజల్ అగర్వాల్ ఓ టీవీ షో చేసేందుకు సన్నాహకాల్లో ఉన్నారు. ఇప్పటికే సమంత ఆహా లో సామ్ జామ్ లాంటి కార్యక్రమంతో ఆకట్టుకోగా.. తమన్నా కూడా టీవీ షో చేస్తూ ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఇప్పుడు అదే బాటలో కాజల్ కూడా టీవీ షో చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు.కాజల్ ఓ వైపు కథానాయికగా నటిస్తున్నా ఇతర మార్గాల్లోనూ కెరీర్ ని బిజీగా మలుచుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇక టీవీ షో కోసం కాజల్ కు భారీ మొత్తమే ముడుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఇప్పటికే కాజల్ తమిళంలో ఓ వెబ్ సిరీస్ చేసారు. ఆశించినంత విజయం సాధించకపోయినా తదుపరి భారీ సిరీస్ ల వైపు ఆలోచించే వెసులుబాటు కలిగింది. టీవీ షో ప్రారంభిస్తే ఇక బుల్లితెరపైనా రకరకాల పాత్రలు పోషించే అవకాశం కలుగుతుంది.కాజల్ నటించిన ఆచా ర్య త్వరలో రిలీజ్ కి రానుంది. అలాగే భారతీయుడు 2 లోనూ కాజల్ నటిస్తోంది. అటు బాలీవుడ్ కోలీవుడ్ పైనా ఈ భామ దృష్టి సారించినా ఆశించినంతగా అవకాశాలు అయితే లేవు. అందుకే ఇప్పుడు ఇతర మార్గాలవైపు కాజల్ ఆలోచిస్తోంది.



# యూట్యూబ్ పాట.. 105 కోట్ల వ్యూస్

ఓ ప్రైవేట్ సాంగ్కి యూట్యూబ్లో లక్ష వ్యూస్ వస్తే గొప్ప. మిలియన్ కొడితే సూపర్ సక్సెస్. మరి 100 కోట్లు దాటితే..? అతి పెద్ద సంచలనమే. 'అప్పట్లో గంగ్నమ్ స్టైల్' వంద కోట్లు అందుకుంటే అంతా నోరెళ్లబెట్టారు. ఇప్పుడు.. '52 గజ్ కా దమన్' దేశాన్ని ఊపేస్తూ 105 కోట్లతో రికార్డు సృష్టించింది. పాడిందీ, పాటలో ఆడిందీ.. పందొమ్మిదేళ్ల రేణుకా పన్వర్. ఈ టీనేజీ అమ్మాయి సంగతులు.ఎందుకింత పాపులారిటీ: '52 గజ్ కా దమన్' యువతకు బాగా దగ్గరైన పాట. సాహిత్యం, సంగీతం, డ్యాన్స్.. అందరినీ కట్టిపడేసేలా ఉంది. కాలేజీ ఉత్సవాలు, పెళ్లిళ్లు, ఇతర షోలు.. ఎక్కడ చూసినా ఇదే మార్మోగిపోతోంది. అందుకే కేవలం తొమ్మిది నెలల్లో వంద కోట్ల వ్యూస్ను దాటింది.అమ్మాయి నేపథ్యం: రేణుక ఉత్తర్ప్రదేశ్లోని ఖేకడాలో జన్మించింది. హిందీ, హర్యాణ్వీ పాటలు పాడుతుంది.మొదటి సాంగ్: 'సున్ సోనియో..' మొదటి పాట. పదోతరగతిలో ఉండగానే పాడింది. ఆమె గొంతుకు అంతా ఫిదా అయ్యారు. వారిచ్చిన ఉత్సాహంతో సరిగమల సాధన మొదలు పెట్టింది. తర్వాత 'ఖుదా కీ ఇనాయత్ హై..' అంటూ మొదటి పాట పాడి యూట్యూబ్లో వదిలింది. తర్వాత అంతా చరిత్రే.ఇప్పటికెన్ని పాడింది: లిలో చమన్ 2, బాబా 4, బొర్లా చాందీ కా, సోనా బాబూ, ములాఖత్, కోయీ ఔర్ మిల్గయా జాత్ గెల్యా యారీ, ఊంచీ హవేలీ.. ప్రైవేట్ సాంగ్స్ పాడింది. ప్రతి పాటకీ యూట్యూబ్లో మిలియన్కి పైగానే వ్యూస్ వచ్చాయి.పాటలు కాకుండా.: రేణుక మంచి డ్యాన్సర్ కూడా. స్టార్ప్లస్లో ప్రసారమయ్యే 'ఇండియాన్ బెస్ట్ డ్యాన్సింగ్ స్టార్'లో పాల్గొని టైటిల్ గెలిచింది.సంపాదన: రేణుక వయసు ప్రస్తుతం 19. సరదాగా పాడటం మొదలుపెట్టినా సోషల్ మీడియా ద్వారా బాగా పాపులర్ అయింది. కేవలం యూట్యూబ్ ద్వారానే తను ఇప్పటికి రూ. 3కోట్లు సంపాదించింది.ముద్దుపేరు: షాలూ. తనకి ఇన్స్టాగ్రామ్లో 4.9లక్షలమంది ఫాలోయర్లు ఉన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**